ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 28, ఆగస్టు 2022 | 16 పేజీలు

## సీనియర్ జర్నలిస్టు కోస ఆసంద్‌కుమార్‌శర్మ మృతి

- నివాళులు అర్పించిన పలు పార్టీ,ప్రజాసంఘాల నాయకులు
- నేడు భద్రాచలంలో అంత్యక్రియలు

5 లో...



# పల్లెల్లో ఎరువుల సమృద్ధి కేంద్రాలు

- దుకాణాల్లోనే భూసార విత్తన నాణ్యత పరీక్షలు
- అన్నదాతలకు సులభతర పథకం
- ప్రధానమంత్రి సమాన్ యోజన పచ్చజెండా
- అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున అమలు



**రఘునాథపాలెం, ప్రభాతవార్త :** వ్యవసాయ రంగంలో సమూల మార్పులకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయం మీద ఆధారపడి సాగు చేస్తున్న ప్రధాన వాణిజ్య పంటలకు సంబంధించిన భూసారం ఎరువులు, విత్తనాలు పరీక్షలు ఒకే గొడుగు కిందకు తీసుకురానుంది. ఈ మేరకు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని విధి విధానాలు, మార్గదర్శకాలు రూపొందిస్తూ వ్యవసాయ శాఖకు పదును పెట్టనుంది. ప్రధానమంత్రి సమాన్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టడం ద్వారా పచ్చజెండా ఊపింది. పల్లెసీమల్లో ఎరువుల సమృద్ధి కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. గ్రామస్థాయిలో వ్యవసాయ విస్తరణ కొరకు పర్యవేక్షణలో ఈ కేంద్రాలు ఆవిర్భవించనున్నాయి.

2 లో...

## కానిస్టేబుల్ పరీక్షకు
# సర్వం సిద్ధం

- రాత పరీక్షకు పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు
- వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్

**ప్రభాతవార్త ప్రతినిధి భద్రాద్రికొత్తగూడెం/ ఖమ్మంక్రైం**



టి.ఎస్.ఎల్.పి.ఆర్.బి. జేఎన్‌టియుహెచ్ ఆధ్వర్యంలో నేడు జరగనున్న కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రాథమిక రాత పరీక్షకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా పార్కింగ్ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల బయట, పరిసరాలలో మాత్రమే బందోబస్తు నిర్వహించాలని సూచించారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాలలోని 500 మీటర్ల పరిధిలో ఎలాంటి ర్యాలీలు, సభలు నిర్వహించరాదని సూచించారు.



**- ఏఎస్పీ రోహిత్‌రాజ్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో భాగంగా నేడు పోలీసు కానిస్టేబుళ్ళ ఫిలిమినరీ పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నది. ఇందులో భాగంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 49 కేంద్రాలలో 17077 మంది అభ్యర్థులు ఆదివారం పరీక్షలకు హాజరుకానున్నట్లు భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్.జీ ఆధ్వర్యంలో పోలీసు కానిస్టేబుల్ ఫిలిమినరీ పరీక్షలకు కొత్తగూడెం, పాల్వంచలో పరిధిలోని 39 కేంద్రాలలో 14,221 మంది, భద్రాచలంలో ఏర్పాటు చేసిన 10 కేంద్రాలలో 2,856 మంది అభ్యర్థులు వ్రాత పరీక్షలకు హాజరుకానున్నట్లు ఏఎస్పీ తెలియజేశారు.

16 లో...

## జార్ఖండ్ ప్రభుత్వాన్ని కూల్చాలనుకోవడం
# అప్రజాస్వామికం



- దేశంలో రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్న బిజేపీ
- బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం
- మత ఘర్షణలు సృష్టించి ప్రశాంతత భగ్నం చేసే చర్యల్లో మతోన్మాదులు
- మధిరలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

**మధిర, ప్రభాతవార్త :** రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికైన జార్ఖండ్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కుట్రపూరితంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘ్నాతం కలిగించే విధంగా ఉన్నాయని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆందోళన వ్యక్తం చేశారు. శనివారంఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ కేంద్రంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.... దేశంలో ప్రజాస్వామ్యానికి బీజేపీపాలనలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.

వివరాలు మెయిన్‌లో..

## ఎట్టకేలకు స్పందించిన
# ఐటీడీఏ అధికారులు



**వార్త కథనానికి స్పందన..**

- ప్రిన్సిపాల్ సస్పెన్షన్, పీఈటీని తొలగించిన అధికారులు



**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :** వార్త దినపత్రికలో వరుస కథనాలతో ఎట్టకేలకు ఐటీడీఏ అధికారులు స్పందించారు. మండల పరిధిలోని మాదిరిపురం గిరిజన గురుకుల బాలుర వసతి గృహంలో కుళ్ళిన కూరగాయలు,పురుగులతో కూడుకున్న భోజనాన్ని పెడుతున్నారని పిల్లలే పాఠశాలను హాస్టల్‌ను బహిష్కరించి రోడ్డుపైకి వచ్చి సుమారు 5కిలోమీటర్ల పాటు కాలినడకన నడిచిన విద్యార్థులకు అండగా వార్త ధినపత్రిక ప్రచురించిన కథనానికి ఎట్టకేలకు అధికారులు స్పందించారు.

వార్త ఎఫెక్ట్

2 లో..

# పల్లెల్లో ఎరువుల సమృద్ధి కేంద్రాలు






ఈ పథకం ఉద్దేశ్యం మంచిదే అయినా ఆచరణలో పక్కా ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తుంది. మేధావులు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు వ్యవసాయ యూనివర్సిటీలు సంయుక్తంగా పథకం అమలుకు తీసుకోవాల్సిన కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ శాఖకు సంబంధించిన అన్ని వనరులు ఒకే గొడుగు కిందకు రానున్నాయి. గ్రామాల్లో ఏర్పాటు చేసే కేంద్రాల్లోనే రైతులు భూసార పరీక్షలకు సంబంధించిన నమూనాలు లభ్యమవుతాయి. దుక్కి దున్ని విత్తనాలు నాటే ప్రక్రి య మొదలుకొని నాణ్యత పరీక్షలు మొత్తం సమృద్ధిగా దుకాణాల్లో నుంచి ప్రారంభ మవు తాయి. ఈ పథకాన్ని రాబోవో అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక మీదట ఎరువులన్నింటికి ఒకే బ్రాండ్ ఉంటుంది. ఇప్పటి వరకు బహిరంగ మార్కెట్లో ఎరువులు వివిధ బ్రాండ్‌లతో విక్రయాలు జరిగేవి. రాబోవు రోజుల్లో వాటికి స్వస్తి పలికి ఒకే ఎరువు నినాదంతో అన్ని రకాల క ం ె ప నీ ల ఎ ర ు వు ల ు రాబోతున్నాయి. ఏ ా త ే బ్రాండ్‌లున్న ఎరువులు డిసెంబర్ 31 నాటికి విక్రయించ ఎకోవడానికి గడువు విధించింది. ఆ తర్వాత పాతపేర్ల మీద ఎరువుల బస్తాలు విక్రయించరాదు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సైతం నిర్ణీత ధరలకే విక్రయించాల్సి ఉంది. వ్యవసాయానికి రైతులు ఉపయోగించే అన్ని రకాల పరికరాలు ఈ కేంద్రాల ద్వారానే వ్యాపారాలు చేయాల్సి ఉంటుంది. ప్రతి దుకాణానికి ఆదర్శ రైతులతో కిసాన్ సమృద్ధి బృందం పేరు మీద వాట్సప్ గ్రూపు ఏర్పాటు ద్వారా వ్యవసాయ నమూనా సమాచారం పొందుపరుస్తారు. ప్రతి దుకాణానికి విస్తీరణాన్ని నిర్దేశించిన ప్రకారం గ్రామస్థాయిలో 150, మండల స్థాయిలో 250, జిల్లాస్థాయిలో 2వేల చదరపు అడుగుల విస్తీర్ణం కల్గి ఉండాలి. పైలెట్ ప్రాజెక్టు కింద జిల్లాస్థాయిని బట్టి 864 దుకాణాలు ఆవిర్భవించ బో తున్నాయి. మొదటిదశ నవంబర్, రెండోదశ జనవరి, మూడోదశ ఫిబ్రవరి నెలాఖరుకల్లా సమృద్ధి కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. ప్రతినెల 2వ శనివారం చుట్టుపక్కల ప్రాంతాల రైతులతో సమావేశాలు నిర్వహిస్తారు. నెలవారీ ఎరువుల క్యాలెండర్ పట్టిక అంశాలు చర్చించి విడుదల చేస్తారు. మండల, జిల్లాస్థాయి దుకాణాల్లో స్మార్ట్ టివి, ఇంటర్‌నెట్ సదుపాయం ద్వారా వ్యవసాయ అనుబంధ చిత్రాలను ప్రదర్శిస్తారు. ఇదిలా ఉండగా అక్టోబర్ 15 నుంచి పాత పద్ధతి ప్రకారం ఏ కంపెనీ విక్రయాలు అలా చేయడం కుదరదని కొత్తగా ముద్రింప ఎరువులకు ఒకే బ్రాండ్‌ను రూపొందిస్తు ఉత్తర్వులు వెలువడ్డాయి.

# టీఆర్ఎస్ యువజన విభాగం సమావేశం

**యువత సైనికుల్లా పనిచేయాలి**

**అభివృద్ధి,సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం**

**ఎంపీపీ రేగా కాళిక**

**కరకగూడెం,ప్రభాతవార్త :** పార్టీ బలోపేతానికి యువత సైనికుల్లా పని చేయాలని,టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల సోమయ్య, ఎంపీపీ రేగా కాళిక పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రంలో టీఆర్ఎస్‌పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు గుడ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో యువజన విభాగం మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నడూ లేని విధంగా ప్రజల కోసం అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు పల్లె ప్రజలకు చేరవేయాలని యువతకు సూచించారు.రానున్న రోజుల్లో టీఆర్ఎస్ పార్టీలో యువతకు బంగారు భవిష్యత్ ఉంటుందని వారు తెలిపారు.సోషల్ మీడియా సభ్యులు టీఆర్ఎస్ అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో




మండల కార్యదర్శి బుడగం రాము,ఉపాధ్యక్షులు జాడి రామనాథం, ఆత్మకమిటి డైరెక్టర్ పెద్ద రామ లింగం,అధికార ప్రతినిధి ఎలిపెద్ది శ్రీనివాస రెడ్డి,రేగా సత్యనారాయణ, పాల్గొన్నారు.

# లాప్రోస్కోపిక్ సర్జరీతో పాబ్రియిడ్ గడ్డలు తొలగింపు



**చుంచుపల్లి, ఆగస్టు 27 – ప్రభాతవార్త:**

మూడు సంవత్సరాలుగా గర్భసంచిలో పాబ్రియిడ్ గడ్డలు, విపరీతమైన రక్తస్రావంతో బాధపడుతున్న మహిళకు ఎటువంటి కుట్టు, కోటలు లేకుండా శుక్రవారం ఉదయం లాప్రోస్కోపిక్ సర్జరీ ద్వారా డాక్టర్ భావిత తొలగించారు. జిల్లా కేంద్రంలో ఆస్పత్రి ప్రారంభమైన నాలుగు నెలల కాలంలో ఇలాంటి సర్జరీలు 20కి పైగా చేసినట్లు ఆమె తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణంలో అత్యాధునిక సాంకేతిక అధునాతన సౌకర్యాలతో కూడుకున్న కార్పోరేట్ స్థాయి వైద్యం 24 గంటలు చూడబడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బస్వరాజ్ ముంగే, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# నాపై కక్షపూరితంగా దుష్ప్రచారాలు చేస్తున్నారు

**చుంచుపల్లి, ఆగస్టు 27 – ప్రభాతవార్త:**

మండలంలోని రుద్రంపూర్ పంచాయతీ సర్పంచ్ అయిన తనపై కక్షపూరితంగా సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ గుమ్మడి సాగర్ కోరారు. ఈ మేరకు శనివారం టూటౌన్ సీఐ రాజును కలిసి ఫిర్యాదు చేశారు. ఎంపీటీసీ ఆర్తీ మక్కడ్ పంచాయతీ సమావేశంలో వార్డు సభ్యుల మీటింగ్‌లో అసభ్యంగా మాట్లడుతూ అవహేళనగా మాట్లాడుతూ తనను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని, ప్రతీసారి రూ.20 లక్షలు, రూ.30 లక్షల వర్కులు ఇవ్వమంటూ ఎంపీటీసీ, ఆమె భర్త సురేష్ ఇవ్వకపోతే నీ సంగతి



చూస్తామంటూ ఎంపీటీసీ తనను బెదిరిస్తున్నారని, పంచాయతీ కార్యాలయంపై దౌర్జన్యం చేయడం జరిగిందని, వెంటనే సదరు ఎంపీటీసీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎట్టకేలకు స్పందించిన ఐటీడీఏ అధికారులు

మొదటి పేజీ తరువాయి

ఐటీడీఏ అధికారులను విచారణకు ఆదేశించగా అక్కడ పనిచేసునతన్న ప్రిన్సిపాల్ పీఈటీల నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరును గమనించిన విచారణ అధికారులు ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వగా పరిశీలించిన అధికారులు ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయగా పీఈటీని పూర్తిగా విధుల్లో నుంచి తొలగించారు. తెలంగాణ ప్రభుత్వంం మధ్య తరగతి పేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వ గురుకులాలను ఏర్పాటు చేయగా అధికారులు గురుకుల పాఠశాలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మాదిరిపురంలో జరిగిన సంఘటన ఐటీడీఏ అధికారుల మార్పు తీసుకొచ్చింది. ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నత చదువులకై గురుకుల పాఠశాలలో చేరి వారి భవిష్యత్తును మార్చుకుందామనుకుంటే పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది మాత్రం విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. నిరుపేద కుటుంబాల తల్లిదండ్రులు తమ పిల్లలను గురుకుల పాఠశాలలో చేర్చి తమ పిల్లల భవిష్యత్తు మారుతుందనుకుంటే అది ఆచరణలో సాధ్యపడట్లేదు. నిరంతరం జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ గురుకుల పాఠశాల వైపు ఉండాలని వివిధ ప్రజా సంఘాలు రాజకీయ పార్టీ నాయకులు, విద్యార్థి సంఘం నాయకులను కోరుతున్నారు.

# కృష్ణసాగర్ కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

టిటిడబ్ల్యూఆర్‌జేసీ (బీ) కృష్ణసాగర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్ మీడియట్‌లో మిగిలిన సీట్ల కొరకు ఈ నెల 29వ తేదీన అనగా సోమవారం స్పాట్ కౌన్సిలింగ్ కలదని ప్రిన్సిపల్ టి.హరిసింగ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీట్లు కావాల్సిన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికేట్స్ 2 జతలు, జిరాక్స్ కాపీలు, 4 ఫోటోలతో 10 గంటలకు హాజరుకావాలని సూచించారు.

# ఆసరా పెన్షన్లు మంజూరు




**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం 56 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ అందించాలని ఉద్దేశంతో పెన్షన్లకు దరఖాస్తు చేసుకున్న వారికి మండల వ్యాప్తంగా 1665 పెన్షన్లు మంజూరైనట్లు ఎంపీడీవో వివేక్ గ్రామ్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గ్రామాల వారీగా అంజనాపురం 57, బూర్గంపహాడ్ 230, ఇర వెండి 41, కోయగూడెం 17, కృష్ణ సాగర్ 38, లక్ష్మీపురం 43, మొరంపల్లి బంజర 148, మోతే పట్టి నగర్ 27, ముసల ముసలిమడుగు 27, నాగినేని ప్రోలు 231, నకిర పేట 16, పినపాక పట్టి నగర్ 61, సారపాక 577, సోంపల్లి 36, టేకుల చెరువు 25, తాళ్ల గోమ్మూరు 20, ఉప్పుసాక 41, వేపలగడ్డ 27 చొప్పున మంజూరైనట్లు ఆయన తెలిపారు.

# ఐటీసీ ప్రోత్సాహంతో అగ్రి హార్టీ సిల్వి మోడల్ వ్యవసాయం

**సారపాక ప్రభాతవార్త :**

బూర్గంపహాడ్ మండలం సారపాకలోని ఐటీసీ సంస్థ బంగారు భవిష్యత్తు పథకంలో భాగంగా రైతులకు అగ్రి హార్టీ సిల్వి మోడల్ వ్యవసాయం పట్ల అవగాహన కల్పిస్తుంది. ఇందులో భాగంగా శనివారం పాల్వంచ మండలం బిక్కుతండా గ్రామంలోని రైతులకు అగ్రి హార్టీ సిల్వి మోడల్ వ్యవసాయం పట్ల అవగాహన కల్పించారు. భూమిలో ఏక పంటకు బదులుగా బహు పంటలను పండించుకుంటే రెండు పంటల నుండి ఆదాయం పొందవచ్చని వివరిస్తూ మామిడి, జామ, ఉసిరి, సీతాఫలం మొక్కలను నాటారు. అనంతరం సొసైటి పర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ డైరెక్టర్ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ అగ్రి హార్టీ సిల్వి విధానంలో వ్యవసాయం వలన ఏకకాలంలో రెండు పంటల నుండి ఫలసాయం పొందవచ్చని, తద్వారా రైతుకు అధిక ఆదాయాలు వస్తాయని వివరించారు. కార్యక్రమంలో హార్టీ కల్చర్ అధికారి శాంతి ప్రియ, ఏఈఓ సత్యం, ఐటిసీ బంగారు భవిష్యత్తు ప్రోగ్రామ్ మేనేజర్ జయ ప్రకాష్, హేమంత్, సొసైటీ పర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కో.ఆర్డినేటర్ రంగారావు, కమ్యూనిటీ ప్రశాంత్, రైతు కొర్ర రాములు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సబ్ జైలర్ ఇంటికి నిప్పు పెట్టిన దుండగులు





## రూ. 1 లక్ష విలువైన ఆస్థి నష్టం

సత్తుపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త:

సత్తుపల్లి సబబ్ జైలర్‌గా పనిచేస్తున్న హన్మంతరావు ఇంటికి గుర్తు తెలియిన దుండగులు నిప్పు పెట్టడంతో

రూ.1 లక్ష విలువైన ఆస్థి అగ్నికి ఆహుతి అయినట్లు పోలీసులు గుర్తించారు. సబ్ జైలర్ హన్మంతరావు కుటుంబ సమేతంగా ఊరెళ్లడం జరిగింది. ఇది గమనించిన దుండగులు శుక్రవారం తెల్లవారుజామున ఆయన నివాసం ఉంటున్న ఇంట్లోకి వెళ్లి అన్ని వస్తువులు చిందరవందర చేసి నిప్పంటించడం జరిగింది. దీంతో ఏసీ, టీవీ, బీరువా, డబుల్ కాట్ మంచాలు, తదితర ఫర్నీచర్ అగ్నికి ఆహు తయ్యాయి. చుట్టుపక్కల వారు ఇది గమనించి సబ్ జైలర్ హన్మంతరావుకు సమాచారం అందించడంతో హుటాహుటీన శనివారం ఇంటికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. సంఘ టనా స్థలానికి ఎస్ఐ షాకీర్ తన సిబ్బందితో వచ్చి మంటలలో కాలిన ఫర్నీచర్ విలువ సుమారు రూ. 1 లక్ష ఉంటుందని ఎస్ఐ షాకీర్ తెలిపారు. సబ్ జైలర్ హన్మంతరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు

# నేరాలు-దారుణాలు

## గుండె సమస్యతో చిన్నారి మృతి

పెనుబల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త ::

గుండె సమస్యతో చిన్నారి మృతిచెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఏరుగట్ల గ్రామానికి చెందిన సాగబోయిన నాగేంద్రబాబు, సుగుణ దంపతుల కుమార్తె ఆరాధ్య (11 నెలలు) గత 20 రోజుల క్రితం జ్వరంతో బాధపడుతుండగా కొత్తగూడెం ఆసుపత్రికి తీసుకువెళ్ళగా అక్కడ పరీక్షల్లో గుండెకు రంధ్రం ఉందని, ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపారు. భయాందోళనకు గురైన తల్లిదండ్రులు నిమిత్తం ఈ నెల 26న శుక్రవారం హైద్రాబాద్‌లోని నీలోఫర్ హాస్పటల్‌లో అడ్మిట్ చేశారు. ఫీవర్ తగ్గకపోవడంతో ఆపరేషన్ మరుసటి రోజుకు వాయిదా వేశారు. అనారోగ్య సమస్య తీవ్రం కావడంతో ఆరాధ్య శనివారం మృతిచెందింది.

## ట్రాక్టర్ ఫల్టీ: యువకుడు మృతి

టేకులపల్లి,ఆగస్టు27 ప్రభాతవార్త:

టేకులపల్లి మండలంలోని బోమ్మనపల్లి గ్రామ సమీపంలోని ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహాదారిపై ట్రాక్టర్ పల్టీ కొట్టి యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. టేకులపల్లి ఎస్సై భూక్య శ్రీనివాస్ కథనం ప్రకారం బోమ్మనపల్లి గ్రామానికి చెందిన బానోత్ పాలనేత్ర (18) తమ పోలంలో ట్రాక్టర్‌తో గోర్రు వేయడానికి వెళ్తున్న క్రమంలో కల్టివేటర్ కొమ్ము గొలుసు ఊడిపోవడంతో ట్రాక్టర్ టైర్‌కు తగలి పల్టీ కొట్టి టైరు కింద పడి అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. తండ్రి బన్సిలాల్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గుండెపోటుతో హోంగార్డు రాజారావు హఠాన్మరణం

ఖమ్మంక్రైం ఆగస్టు 27 ప్రభాతవార్త

పోలీస్ కమిషనర్ కార్యాలయలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న తుడుము రాజారావు(47) శనివారం ఉదయం విధులకు హాజరయ్యేందుకు సిద్ధం అవుతున్న సమయంలో ఆకస్మికంగా వచ్చిన గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. పోలీస్ క్వార్టర్స్‌లో ఉన్న మృతదేహాన్ని పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ సందర్శించి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అంత్యక్రియలకు అవసరమైన సహాయసహకారాలు అందించాలని పోలీసు



అధికారులను ఆయన ఆదేశించారు. మృతుడు రాజారావు స్వగ్రామం బోనకల్లు మండలం రావినూతల గ్రామం కావడంతో అంత్యక్రియలు నిర్వహించేందుకు అంబులెన్స్‌లో తరలించారు. అందరితో ఆప్యాయంగా ఉండే మంచి సహచరుని కోల్పోయామని, రాజారావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తోటి హోంగార్డులూ పోలీస్ అసోసియేషన్, హోగార్డు అసోసియేషన్ మినిస్ట్రీయల్ స్టాఫ్, పోలీస్ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్ ఎడిషనల్ డిసిపి కుమారస్వామి, ఏసిపి బి.ప్రసన్నకుమార్, ఏఓ అక్తరున్నీసాబేగం, సిఐ సత్యనారాయణరెడ్డి, ఉదయ్‌కుమార్, ఆర్.ఐ.లు సాంబశివరావు, శ్రీశైలం, రవి, శ్రీనివాస్, తిరుపతి, పోలీస్ అసోసియేషన్ వెంకటేశ్వర్లు, జానిమియా, ఆర్ఎస్ఐ నాగుల్‌మీరా, హోంగార్డు అసోసియేషన్ సుధాకర్, రవి, బంక శ్రీను, నీరజ, విజయ్‌కుమార్, శ్రీను, రహీమ్, హోగార్డులు పాల్గొని నివాళులర్పించారు.

## యువతి అదృశ్యం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఓ యువతి ఇల్లు వదిలివెళ్ళిన సంఘటన బూర్గంపహాడ్ పోలీసు స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై పి.సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన బుద్ధి ప్రమీలారాణి, వయస్సు 25 సంవత్సరాలు శనివారం ఉదయం కుటుంబ సభ్యులు నిద్రలేచి చూసే సరికి ఇంట్లో ప్రమీలారాణి కనిపించలేదు. కాగా ఈమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. ఆందోళన గురైన కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితుల ఇండ్లలో గాలించినప్పటికి ఆచూకీ లభ్యం కాకపోవడంతో తండ్రి సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బూర్గంపహాడ్ పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 9440795316, 9059694949 నెంబర్‌లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు.

## లారీ ఢీ కొని వ్యక్తి మృతి

చర్ల ప్రభాతవార్త :

చర్ల పట్టణ కేంద్రంలోని అఖిల హాస్పటల్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. విజయవాడకు చెందిన చెన్నుపాటి లారీ ట్రాన్స్‌పోర్ట్ చర్ల వస్తుండగా అటుగా వస్తున్న కట్టుమూరి




రాఘువ(22) రోడ్ దాటే క్రమంలో ప్రమాదశాత్తు లారీ క్రింద పడటంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. మృతుడి తండ్రి మేజర్ పంచాయితీలో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. గత కొంత కాలంగా ఇతను తండ్రి దగ్గరే ఉంటున్నాడు. కాగా మృతుడి స్వస్థలం ఖమ్మం జిల్లా మధిరగా తెలిసింది. ప్రమాద విషయాన్ని తెలుసుకున్న ఏయస్ఐ ధానియేల్ ఘటనా ప్రదేశానికి చేరుకొని మృతికి గల కారణాలు స్థానికుల నుండి వివరాలు అడిగితెలుసుకున్నారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం భద్రాచలం ఏరియా హాస్పిటల్‌కి తరలించారు.

## ట్రాక్టర్ బోల్తా: వ్యక్తి మృతి

మధిర,ఆగస్టు 27, ప్రభాతవార్త :



మండల పరిధిలోని తొండల గోపవరం గ్రామ శివారులో శనివారం ఉదయం ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. రూరల్ ఎస్సై నరేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దెందుకూరు గ్రామానికి చెందిన రాధాకృష్ణ (29) అనే వ్యక్తి ట్రాక్టర్లను నడుకుంటూ వెళ్ళి ప్రమాదవశాతునత రోడ్డు పక్కనే ఉన్న గుంతలో పడిపోవడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. ఈ విషయాన్ని తెలుసుకుని సంఘటన స్దలాన్ని చేరుకొనిపంచనామ నిర్వహించి మృతదేహాన్ని మధిర ప్రభుత్వ సీహెచ్‌సికి శవ పంచనామా నిమిత్తం తరలించినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## వెంకటేశ్వర్లుకు భట్టి నివాళి

ఎర్రుపాలెం,ఆగస్టు 27, ప్రభాతవార్త :

బనిగండ్లపాడు గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు పెదమల్ల వెంకటేశ్వర్లు శనివారం తెల్లవారుజామున మృతి చెందారు.



ఆ య ం న అంతిమయాత్రలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాల్గొని మృత దేహానికి నివాళుల ర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. వెంకటేశ్వర్లుకు ఇద్దరు కుమారులు ఉన్నారు. అనంతరం మీనవోలు గ్రామంలో వివిధకుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండారు నర్సింహారావు, శీలం శ్రీనివాసరెడినడ, అనుమోలు కృష్ణారావు, శీలం నర్సిరెడ్డి, యన్నం పిచిరెడ్డి, రామిరెడ్డి, వెంకటరెడ్డి, కడియం శ్రీనివాసరావు, కంచర్ల వెంకటనర్సయ్య, షేక్ జానిభాషా, వి అరవింద్‌రెడ్డి, దేవరకొండ శ్రీను, గుడేటి బాబు, ఎన్ జనార్దన్, డి ఏడుకొండలు, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణా ప్రభుత్వము, సహకార శాఖ

ఫారం-1

ఎన్నికల నోటీసు

రూలు 22(8 ఎ) (vii)

అడిషనల్ రిజిస్ట్రార్ స్టేట్ కో-ఆపరేటివ్ ఎలక్షన్ అథారిటీ (F.A.C.), తెలంగాణ, హైదరాబాద్ వారు భద్రాద్రి సహకార అర్బన్ బ్యాంక్ లి||, ఖమ్మం యొక్క పాలకమండలి ఎన్నికల నిర్వహణకు ఎన్నికల అధికారిగా నన్ను నియమించినారు. ఎన్నికల కార్యక్రమము ఈ క్రింది విధముగా ఉంటుంది.

1. సొసైటీ పేరు, రిజిస్టర్ నెం., కేంద్రము : భద్రాద్రి సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ఖమ్మం రిజిస్ట్రేషన్ నెం.1108/టి.ఇ.,

2. ఎన్నిక విధానము : రహస్య ఓటింగ్ పద్ధతి

3. ఎన్నికలు జరుగు స్థానములు : 13 (పదమూడు)
ఎస్.సి. మరియు ఎస్.టి.(SC & ST) కేటగిరి 1
మహిళ (Women) కేటగిరి : 2
ఓపెన్ (Open) కేటగిరి : 10
మొత్తం : 13

4. నామినేషన్ల స్వీకరణ : తేది : 01-09-2022 నుండి 03-09-2022 వరకు ఉ|| 11.00 గం||ల నుండి మ|| 3.00 గం||ల వరకు

నామినేషన్ ఫీజు :

| యస్.సి. | యస్.టి. | బి.సి. | ఇతరులు |
|---|---|---|---|
| 1000 | 1000 | 2000 | 4000 |

5. నామినేషన్ల పరిశీలన : తేది: 04-09-2022 సమయం ఉ|| 11.00 గం||ల నుండి

6. దాఖలైన నామినేషన్ల జాబితా విడుదల తేది, సమయము, : తేది: 04-09-2022, పరిశీలన తరువాత

7. నామినేషన్ల ఉపసంహరణ : తేది:05-09-200, సమయము ఉ|| 11.00 గం||ల నుండి సా|| 5.00గం||ల వరకు

8. అంతిమముగా బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రచురణ : తేది:05-09-200, సమయము సాయంత్రం 5.00గం||ల తరువాత

9. పోలింగ్ అవసరమైనచో సమయము అభ్యర్థులకు ఎన్నికల చిహ్నములను కేటాయింపు, తేది, సమయము, : తేది:05-09-200, సమయము సాయంత్రం 5.00గం||ల తరువాత

10. ఏకగ్రీవముగా ఎన్నికైన అభ్యర్థుల పేర్లను ప్రకటించు తేది, సమయము : తేది:05-09-200, సమయము సాయంత్రం 5.00గం||ల తరువాత

గమనిక : నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, తుది జాబితా ప్రకటించు కార్యక్రమము : భద్రాద్రి సహకార అర్బన్ బ్యాంక్ లి||, కేంద్ర కార్యాలయము, గాంధీచౌక్, ఖమ్మం నందు జరుగును.

11. ఓటింగ్ జరుగు తేది, సమయము, ప్రదేశము (పోటీ అనివార్యమైనప్పుడు) : తేది: 12-09-2022 సమయం ఉదయం 7.00 గం||ల నుంచి మ|| 1-00 గం.వరకు వాసవి కళ్యాణ మండపం, వెంకటలక్ష్మి టాకీస్, రోడ్, ఖమ్మం.

12. కౌంటింగ్ సమయము : తేది. 12-09-2022, సమయం పోలింగ్ అయిన తరువాత

13. ఎన్నికల ఫలితాలు ప్రకటించు తేది : తేది. 12-09-2022 కౌంటింగ్ అయిన వెంటనే

14. ఆఫీస్ బేరర్ల ఎన్నిక : ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తేది నుండి మూడు రోజుల లోపు

గమనిక: నోటీసు బోర్డులో ఉంచబడిన ఓటింగ్ అర్హతగల సభ్యుల జాబితాను సభ్యులు పరిశీలించుకొనవచ్చు.

తేది: 27-08-2022
స్థలం: ఖమ్మం

కె. వెంకటేశ్వర్లు
స్పెషల్ క్యాడర్ డిప్యూటీ రిజిస్ట్రార్
సెల్ 9848197139
ఎన్నికల అధికారి,
భద్రాద్రి సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ఖమ్మం.




## సీపీయం జిల్లా విస్తృత సమావేశంను జయప్రదం చేయండి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని బండారుచంద్రరావు భవన్‌లో సీపీయం పట్టణ ముఖ్యకార్యకర్తల సమావేశం యర్రంశెట్టి వెంకటరామారావు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ఈ నెల 29న భద్రాచలంలో జరిగే సీపీయం జిల్లా విస్తృత సమావేశం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విస్తృత సమావేశంలో దేశంలో బిజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్మించడానికి ఈ సమావేశం జరుగుతుందని తెలిపారు. మతోన్మాద చర్యలకు పాల్పడుతున్న రాజాసింగ్‌ను శాసనసభ సభ్యత్వం నుండి బర్తరఫ్ చేయాలని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ విస్తృత సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు, ప్రజాసంఘాల ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు ప్రతినిధులుగా హాజరుకావాలని తెలిపారు. ఈ సమావేశానికి సీపీయం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీయం అఖిలభారత కమిటీ సభ్యులు బి.వెంకట్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావులు ముఖ్యఅతిదులుగా పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పక్షాన అభ్యుదయ నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. మనుగోడులో జరగబోయే ఎన్నికల్లో అభ్యుదయ వాదులను కలుపుకుని బిజేపీకి వ్యతిరేకంగా పోరాడుతామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలు అమలు జరగకపోవడం శోచనీయమని అన్నారు. సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, పట్టణ కమిటీ సభ్యులు యు.జ్యోతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

**-నిర్వాహకులు తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలి**

**-డిజే సౌండ్ సిస్టమ్స్ పర్మిషనన లేదు**

చర్ల, ప్రభాతవార్త :



వినాయక చవితి ఉత్సవాలను ఎటువంటి అలజడులకు అస్కారం లేకుండా ప్రశాతంగా నిర్వహించుకోవాలని తహాసీల్దారు భరణిబాబు అన్నారు. శనివారం తహసీల్దారు కార్యాలయంలో ఉత్సవాల నిర్వాహణ కమిటీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండపాల వద్ద ఏర్పాటు చేయనున్న విద్యుత్ మైక్ పర్మీషన్‌లను సంబంధిత శాఖ వారి ద్వారా తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. గణపతి ఉత్సవాలు తొమ్మిది రోజులు లేదా పదకొండు రోజులు మాత్రమే నిర్వహించుకోవాలని అలా కాదని ఎవరైన ఎక్కువ రోజులు విగ్రహాలను ఉంచుతామంటే కుదరదని ప్రభుత్వ నిభందనల మేరకే నిర్వహించాలని అన్నారు. రాత్రి 10 గంటల వరకే మండపాల వద్ద మైక్ పర్మీషన్ ఉందని తర్వాత ఎటువంటి సౌండ్ సిస్టమ్స్‌కి అనుమతి లేదన్నారు. భక్తి పాటలు మాత్రమే పెట్టాలని సూచించారు. ఎటువంటి డిజే సౌండ్ సిస్టమ్స్ అనుమతి లేదన్నారు. అలా కాదని ఎవరైన సౌండ్ సిస్టమ్స్ వినియోగించినట్లయితే చర్యలు తప్పవు అన్నారు. నిమజ్జన సమయంలో నిభందనల మేరకు నడుచుకోవాలన్నారు. సమావేశంలో పోలీస్‌లు, వివిధ పంచాయితీల సర్పంచ్‌లు వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించాలి

భద్రాచలం, ప్రభాతవార్త :

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 27 గురుకుల పాఠశాల మరియు ఏకలవ్య మోడల్ స్కూల్స్‌లలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు భద్రాచలం ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ మరియు ఇంచార్జ్ ఆర్‌సీవో గురుకులం డేవిడ్‌రాజ్ ఆదేశించారు శనివారం తన ఛాంబర్ నుండి గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ ఆదేశానుసారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రత్యేక సూచన మేరకు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గురుకుల మరియు ఏకలవ్య మోడల్ స్కూల్స్, ప్రిన్సిపాల్‌లతో ఆయన జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత ప్రిన్సిపాల్‌లతో ఆయన మాట్లాడుతూ .. ప్రస్తుతం నడుపబడుతున్న గురుకులం పాఠశాలలు, ఏకలవ్య మోడల్ స్కూల్స్‌లో ఏమైన మరమ్మత్తులు గాని, అదనంగా సౌకర్యాలు అనగా డార్మెటరీ, డ్రైఏజీలు, కరెంటు, మంచినీటి సౌకర్యం, అదనపు తరగతి గదులు రిపేర్లు మరియు కొత్తగా ఏమైనా భవనాల నిర్మాణం అవసరం ఉంటే, మీ పరిధిలోని ఇంజనీరింగ్ శాఖ విభాగపు డీఈలు, ఏఈలకు పూర్తిస్థాయిలో పాఠశాలకు సంబంధించిన సమాచారం, పర్యవేక్షించి ప్రతి పాదనలు అంద జేయాలని, ముఖ్యంగా కరెంటు, మంచినీటి



సౌకర్యం, శానిటేషన్ పరంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. అలాగే కొత్తగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆరు గురుకులం జూనియర్ కళాశాలలు మంజూరు అయ్యాయని, వాటిని కావాల్సిన భవనాలు మరియు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి వాటిని సంబంధించిన ప్రతిపాదనలు కూడా సంబంధిత డీఈ, ఏఈలకు ప్రిన్సిపాల్‌లు అందజేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, సంబంధిత ప్రిన్సిపాల్, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# కేరళ తరహా గిట్టుబాటు ధర కల్పించాలి

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా మహాసభలకు తరలిరండి**

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి రవికుమార్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

రాష్ట్రంలో రైతులు పండిస్తున్న పంటలకు కేరళ తరహా గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండల తెలంగాణ రైతు సంఘం సమావేశం ములకపాడు గ్రామంలోని యలమంచి సీతారామయ్యభవన్‌లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈ నెల




30వ తేదీన ములకలపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు తెలంగాణ రైతు సంఘం జిల్లా రెండవ మహాసభలు జరగనున్నాయని, ఆ మహాసభలకు భారీ ఎత్తున రైతులు కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. మహాసభలో రైతాంగ సమస్యలపై అనేక తీర్మాణాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. రైతులు ధరఖాస్తు చేసుకున్న పోడుభూముల సమస్యలపై ప్రభుత్వం పరిశీలించి హక్కుపత్రాలను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి కొడాలి లోకేష్‌బాబు, బొల్లి సూర్యచంద్రరావు, యలమంచి శ్రీనుబాబు, లక్ష్మయ్య, రాంబాబు, గణేష్‌రెడ్డి, యలమంచి వంశీ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరద బాధితుల ఆందోళన

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీలో గత నెలలో సంభవించిన గోదావరి వరదల కారణంగా సుందరయ్య నగర్ ఏరియా, పాత సారపాక మసీదు రోడ్డు, బస్సు క్యాంప్ ,పంచాయతీ ఆఫీస్ ఏరియా, గాంధీనగర్, కనకదుర్గమ్మ గుడి ఏరియా, కృష్ణుడు గుడి ఏరియా, సెక్యూరిటీ క్యాంప్ ఏరియా, బొగ్గు గడ్డ ఏరియా, ఒడియా క్యాంప్ తదితర ప్రాంతాలు ముంపునకు గురికావటంతో గత 11 రోజులుగా మణుగూరు క్రాస్ రోడ్డు వద్ద



వరద బాధితులు ధర్నా నిర్వహించారు. 11 రోజుల నుంచి అక్కడే టెంటు వేసుకొని భోజన సదుపాయం ఏర్పరచుకొని ధర్నా నిర్వహిస్తున్నారు. శనివారం ధర్నా శిబిరం నుంచి బూర్గంపహాడ్ ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు పాదయాత్రగా బయలుదేరగా శ్రీరాంపురం పార్కు వద్ద బూర్గంపహాడ్ ఎస్సై సంతోష్ ఆపి పాదయాత్రను ఆపారు. మీ వెంట నేను ఉంటాను హామీ ఇవ్వడంతో పాదయాత్రను విరమించారు. అనంతరం ఎమ్మార్వో, ఎస్సై సంతోష్ సమక్షంలో డిమాండ్లతో కూడిన మెమోరాండం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సకినాల ప్రశాంత్ నాయుడు సమక్షంలో, ఆర్.లక్ష్మి, కె.ఎం.విజయ, తోట సీత, నిమ్మకాయల అనంతలక్ష్మి, తోడేటి సావిత్రి, సత్రాల భవాని, ఎస్‌కె.ముంతాజ్ బేగం, జీనత్, సాగరిక, బూరంకుమారి పాల్, ప్రసాద్, జానీ, కె.సాయి పాషా, కె.శ్రీను, ఎస్‌కె.రఫీ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

**-ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య లభిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి విద్యనభ్యసించే విధంగా చర్యలు చేపట్టాలని బండారుగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ కాటిబోయిన చిన్నవెంకటేశ్వర్లు, ఎస్ఎంసీ చైర్మన్ కుంజా నాగేశ్వరరావులు అన్నారు. బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు అధ్యక్షతన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడుతూ .. బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాల ఇటీవల రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛవిద్యాలయం పురస్కారానికి ఎంపికైందని, ఈ అవార్డుకు ఎంపిక అవ్వడం బండారుగూడెం గ్రామపంచాయతీ స్థాయిని రాష్ట్రం నలుమూలల చాటిచెప్పిందని వారు అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఈ పాఠశాలను తీర్చిదిద్దడంలో ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు కృషి అభినందనీయమని వారు తెలిపారు. ప్రతినెల మూడవ శనివారం పాఠశాలలో తరగతుల వారీగా తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతిని తెలియజేస్తామని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. ఈ తల్లిదండ్రుల సమావేశ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు రెండు జతల దుస్తులు, బ్యాడ్జీ, టై, బెల్ట్ గుర్తింపు కార్డులను స్థానిక సర్పంచ్, విద్యాకమిటీ చైర్మన్ చేతులమీదుగా అందించారు. ఐటీసీ వాష్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి రమ్య ఆధ్వర్యంలో పాఠశాలకు 10 డెస్ట్‌బీన్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ.వీ.సీతారాం, టి.వంశీమోహన్, జీ.రవి, అంగన్‌వాడీ టీచర్లు వీరభద్రమ్మ, నర్సమ్మ, గ్రామస్తులు రాజేష్, భద్రమ్మ, శ్రీను, రాజేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రాంబాబు, ఆయా తిరుపతమ్మ, పలువురు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో పెన్షన్‌లు పంపిణీ



ఎర్రుపాలెం, ఆగస్టు 27, ప్రభాతవార్త ః

ఆసరా పెన్షన్లు భారీగా మంజూరు చేసి నిరుపేద కుటుంబాలకు ఆత్మబంధువుగా ముఖ్యమంత్రి కేసీఆర్ మారారని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు శనివారం పేర్కొన్నారు. ఎర్రుపాలెం రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎర్రుపాలెం మండలంలో కొత్తగా మంజూరైనా ఆసరా పెన్షన్లు భట్టి విక్రమార్కతో కలిసి లబ్ధిదారులకు ఆయన అందజేశారు. పెన్షన్లుతో పాటుగా లబ్ధిదారులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో 57ఏళ్ళు నిండిన వారికి టీఆర్ఎస్ సర్కారు మంజూరు చేసిందని 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా 57ఏళ్ళుపై బడిన వారికి పెన్షన్లు అందించనున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవారనత చెప్పారని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశ్రాలతో నేడు లబ్ధిదారులకు పెన్షన్లు, గుర్తింపు కార్డులు అందిస్తున్నామని తెలిపారు. పేద కుటుంబాలకు అండగా నిలవాలని ఆసరా పించన్ల అర్హతకు వయో పరిమితిని 65ఏండ్ల నుంచి 57ఏండ్లకు తగ్గిసూనత ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 10లక్షల మందికి కొత్తగా ఆసరా పించన్లు మంజూరు అయ్యాయని వాటినిలబ్ధి దారులకు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో ఇప్పటికే 35.95లక్షల మందికి ఆసరా పించన్లు అందుతుండగా కొత్త వారితో కలిపి ఈ సంఖ్య 45,41లక్షలకు పెరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 57ఏళ్ళు నిండిన వారికి వృద్ధాప్య పించన్లు అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ నెరవేరిందన్నారు. తాజాగా డయాలసిస్ పెషెంట్‌లకు సైతం పించన్లు అందించాలని టీఆర్ఎస్ సర్కారు నిర్ణయం తీసుకుందని ఆ మేరకు వారికి కూడాఅందిస్తున్నామని పేర్కొన్నారు. సంక్షేమంలో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శం అన్నారు. మన ఖమ్మం జిల్లాలో మొత్తం 48వేల మందికి పైగాకొత్త పించన్లు మంజూరు అయ్యాయని వేల సంఖ్యలో కొత్త పించన్లు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగివుండాలి : జడ్జి



మధిర, ఆగస్టు 27, ప్రభాతవార్త :

విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు సామాజిక న్యాయం చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మధిర జూనియర్స్ డి ధీరజ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని శ్రీనిధి డిగ్రీ కళాశాలలో మధిర మండల, తాలూకా న్యాయసేవాధికార ఆద్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు జరిగింది. సీనియర్ న్యాయవాది చావలి రామరాజు అద్యక్షతన జరిగిన ఈ సదస్సులో జడ్జి మాట్లాడుతూ.... విద్యార్దిని, విద్యార్థులు నేటి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, యుక్త వయస్సులో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మంచిగా చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుని దేశానికి సేవ చేయాల్సిన బాధ్యత యువతపైనే ఉందని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మేడేపల్లి సతీష్, శ్రీనిధి కళాశాల కరస్పాండెంట్ బట్టా అంజనేకబాబు, పారా లీగల్ వాలంటీర్ సుజాత, కోర్టు సిబ్బంది సూర్యనారాయణ, మురళి, అలీ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు కోన ఆనంద్‌కుమార్‌శర్మ మృతి

**-నివాళులు అర్పించిన పలు పార్టీ,ప్రజాసంఘాల నాయకులు -నేడు భద్రాచలం అంత్యక్రియలు**






భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కోన ఆనంద్‌కుమార్ శర్మ (60) గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై వైద్య సేవలు పొందుతూ శనివారం స్వగృహంలో మృతిచెందారు. అసోసియేట్ న్యూస్ సర్వీసులో 1986వ సంవత్సరం నుండి జర్నలిస్టు జీవితాన్ని ప్రారంభించారు. భద్రాచలంలో వార్త పత్రికలో టౌన్ రిపోర్టర్‌గా మొదలు పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వివిధ నియోజకవర్గాలలో స్టాఫ్ రిపోర్టర్‌గా పనిచేసి యాజమాన్యం మన్ననలు పొంది ఉత్తమ జర్నలిస్టుగా అవార్డులను గ్రహించి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఇంచార్జ్‌గా సుదీర్ఘ కాలం పనిచేశారు. అనంతరం విజయవాడలో ఆంధ్రప్రభ కృష్ణజిల్లా బ్యూరో ఇంచార్జ్‌గా పనిచేశారు. తిరిగి స్వగ్రామమైన భద్రాచలం తిరిగి వచ్చి సాక్షి ఛానల్, ఐ న్యూస్, భక్తి ఛానల్‌లలో పనిచేశారు. తన కలం ద్వారా భద్రాచలం ప్రాంతంలోని నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశారు. ఎన్నో క్లిష్టమైన వార్తలను అందజేసి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడ్డారు. మానవీయ కోణంలో అనేక వార్తలు రాసి ఎన్నో కుటుంబాలకు ఆర్థిక సహాయం అందే విధంగా కృషి చేశారు. భద్రాచలం రామాలయం అభివృద్ధి కొరకు భద్రాచలం విశిష్టతను పెంచుతూ అనేక శీర్షికలను అందించారు. జర్నలిజానికి ఎనలేని కృషి చేసి సమాజంలో నేడు పని చేస్తున్న అనేకమంది జర్నలిస్టులకు మార్గదర్శకంగా నిలిచారు. ఆనంద్‌కుమార్ శర్మ ఇకలేరు అనే వార్త తెలిసిన వెంటనే వారు వీరు అని తేడా లేకుండా, చిన్న, పెద్ద అనే తేడా లేకుండా వారి పార్థివదేహాన్ని సందర్శించి కన్నీటి పర్యంతమయ్యారు. ఆనంద్‌కుమార్ శర్మ పార్థివదేహాన్ని ఎమ్మెల్యే పొదెం వీరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీపీయం నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, పార్టీ నాయ కులు, సీపీఐ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మరియు నాయకులు, బిజేపీ, టిఆర్ఎస్ నాయకులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, మహిళా మండలి నాయకులు, జర్నలిస్టు యూనియన్ నాయకులు, వివిధ శాఖల అధికారులు, బ్రాహ్మణ సంఘాలు మొదలగు వారందరు నివాళులర్పించారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ఆనంద్ కుమార్ శర్మ అంత్యక్రియలు భద్రాచలంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# రూ.10.67లక్షలు విలువ చేసే గంజాయి పట్టుకున్న పోలీసులు

వైరా,ఆగస్ట్27,ప్రభాతవార్త:

వైరాలో శుక్రవారం రాత్రి అనుమానస్పదంగా మణుగూరు నుండి హైదరాబాద్ వెళుతున్న ఆర్‌టిసి బసునసలో గంజాయిని తరలిస్తుండగా వైరా సిఐ సురేష్ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించగా ఏడు బ్యాగుల్లో రూ.10.67లక్షలు విలువ చేసే సుమారు 71 కేజీల గంజాయిని పోలీసులు పట్టుకునాననరు. వైరా పోలీస్‌స్టేషన్‌లో శనివారం జరిగిన విలేకరుల



సమావేశంలో ఏసిపి రెహమాన్ మాట్లాడుతూ మణుగూరు నుండి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న సుమారు 71 కేజీల గంజాయిని పట్టుకున్నామని, వాటి విలువ సుమారు రూ.10.67లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితులు న్యూఢిల్లీకి చెందిన అర్పిత్‌కుమార్, పవన్‌కుమార్‌లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐ సురేష్, ఎస్సై వీరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్



బోనకల్, ఆగస్టు 27, ప్రభాతవార్త :

పిల్లలకు భోజనం మంచిగా వండి పెట్టాలని భోజనశాల శుభ్రంగా ఉండుటట్లు చూసుకోవాలని సర్పంచి యంగల దయామణి శనివారం అన్నారు. కలకోట జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో మధ్యాహ్న భోజనాన్ని పాఠశాల హెడ్ మాస్టర్ సంగీత సునీత, ఎస్ఎంసి చైర్మన్ తోటపల్లి రత్నాకర్‌తో కలిసి ఆమె పరిశీలించారు. బోజనశాల వంట సిబ్బందికి పలు సూచనచేశారు. ఎస్ఎంసి చైర్మన్ తోటపల్లి రత్నాకర్ మాట్లాడుతూ పిల్లల విద్య పట్ల పాఠశాల ఉపాద్యాయులే కాదు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గుర్తు చేశారు.

## విద్యుత్ బకాయిలు బిల్లులను తక్షణం చెల్లించాలి

మధిర, ఆగస్టు 27, ప్రభాతవార్త :

మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు బిల్లులను తక్షణమే చెల్లించాలని ఏఈ నాగేశ్వరరావు కోరారు. బకాయిలు ఉన్న సర్వీసులకు సంబందించిన వ్యక్తులకు ఉన్న ఇతర లింక్ సర్వీసులను కూడా బకాయిలు చెల్లించని యెడల తక్షణం విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులందరు తమ యొక్క కరెంట్ బిల్లును సత్వరమే చెల్లించవల్సిందిగా కోరారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించండి

మధిర, ఆగస్టు 27, ప్రభాతవార్త :

మండల పరిధిలోని బుచ్చిరెడ్డి పాలెం గ్రామంలో శనివారం మాటూరుపేట పిహెచ్‌సి వైద్యాధికారి వెంకటేష్ ఆద్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో అందరికి షుగర్, బీపీ



పరీక్షలు నిర్వహించారు. అవస రమైన మందులను అంద జేశారు. 18సంవత్సరాలు దాటిన వారందరికీ కోవిడ్ బూస్టర్ డోస్ టీకాలను వేశారు. గ్రామంలో పారిశుద్ధ్యం, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలను పరిశీలించి ప్రజలు ప్రతి రోజు తమ ఇంటిలో కురిసిన వర్షపు నీటిని డీ వాటరింగ్ చేయాలని, తద్వాఅ దోమల నివారణ చేయవచ్చుని అన్నారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపై ప్రతి రోజు వినియోగించే త్రాగునీటిని కాచి వడబోసి తాగాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునగ వెంకటరావమ్మ, గ్రామ కార్యదర్శి హేమలత, ఆరోగ్య పర్యవేక్షణ అధికారలు శరత్‌బాబు, భాస్కర్‌రావు, బ్రీడింగ్ చెక్కర్ వేము వెంకయ్య, సరస్వతి ఆశా కార్యకర్త వెంకటమ్మ, గ్రామ దీపిక మునగ జ్యోతి,ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, మునగ వీరబాబు, దేవిశెట్టి రంగయ్య, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కార్మికులకు గాయాలు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు27:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి మెయిన్ చెక్‌పోస్టు సమీపంలో శనివారం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు కాంట్రాక్టు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో గాయపడినవారిని వెంటనే ఏరియా సింగరేణి ఆస్పత్రికి తరలించి చికిత్స అనంతరం మెరుగైన వైద్యంకోసం కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో పీకేఓసీ-2 జనరల్ మజ్దూర్‌గా పనిచేస్తున్న ఎండీ.గౌస్‌కు స్వల్ప గాయాలు కాగా.. పీకేఓసీ-2, కేసీహెచ్‌పీలలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న ఎ.ఆనందర్, జి.హతిరామ్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. కార్మిక సంఘాల నాయకులు వి.ప్రభాకర్‌రావు, ఎస్డీ నాసర్‌పాషా, కోటా శ్రీనివాసరావు, కాపా శివాజీ, వర్మ, ఉపేందర్, మంగీలాల్, వీర్యా ప్రమాదంలో గాయపడినవారిని పరామర్శించారు.




## నూతన హెచ్ఎంఎస్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌పోర్టల్ ప్రారంభం

*కొత్తగూడెం, ఆగస్టు 27 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థలో నూతన హెచ్ఎంఎస్ సాఫ్ట్వేర్ అప్లికేషన్ పోర్టల్‌ను శనివారం డైరెక్టర్లు చంద్రశేఖర్, బలరాంలు ప్రారంభించారు. హెడ్డాఫీస్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నూతన హెచ్ఎంఎస్ అప్లికేషన్ పోర్టల్ 'సింట్రావెబ్'ను అధికారికంగా ప్రారంభించారు. అన్ని ఏరియా ఆస్పత్రుల్లో, డిస్పెన్సరీల్లో ఈ అప్లికేషన్ ద్వారా ఓపీ రిజిస్ట్రేషన్, ల్యాబ్ రిపోర్టులు, ఫిట్, అన్‌ఫిట్ రిపోర్టులు మొదటి విడతగా అందుబాటులోకి తేవడం జరిగిందని అన్నారు. ఈ వెబ్‌సైట్ గురించి జీఎం ఐటీ శ్రీరాంకుమార్ వివరించారు. సీఎంవో డాక్టర్ వెంకటేశ్వ రరావు, ఆక్టర్ రమేష్‌బాబు, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## రోడ్లపై పశువులు కనిపిస్తే భారీ జరిమానా

*కొత్తగూడెం మున్సిపాలిటీ, ఆగస్టు 27 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీలోని ప్రధాన రహదారులపై పశువులు కనిపిస్తే భారీ జరిమానా విధిస్తామని చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. శనివారం మున్సిపల్ కమిషనర్ నవీన్‌కుమార్‌తో కలిసి మాట్లాడుతూ... పశువులను ఇంటి వద్దనే కట్టుకోవాలని, రోడ్లపై వదిలిపెట్టడం వల్ల ప్రమాదాలు అధికవమతున్నాయని, రాత్రి వేళల్లో రోడ్ల మీదనే అవి నిద్రిస్తున్నాయని, దానివల్ల అధిక ప్రమాదాలు అవుతున్నందున చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అదే విధంగా డివైడర్ మధ్యలో నాటిన మొక్కలను నాశనం చేస్తున్నాయని, యజమానులు పశువులను రోడ్లపై వదిలితే వారి వద్ద నుంచి భారీగానే జరిమానాలు వసూలు చేయడం జరుగుతుందన్నారు.



## 57 సంవత్సరాలు నిండిన అర్హుల జాబితా తయారు చేయండి: ఎమ్మెల్యే

*కొత్తగూడెం, ఆగస్టు 27 - ప్రభాతవార్త:*

తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు 57 సంవత్సరాలు దాటిన అర్హులైన ధరఖాస్తుదారులను గుర్తించి, జాబితా తయారు చేయాలని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం పాత పాల్వంచలోని వనమా స్వగృహంలో మండల, మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వయో పరిమితి 65 నుంచి 57 సంవత్సరాలకు తగ్గించారని, అర్హులైన వారందరికీ పింఛన్లు అందేలా చూడాలని కోరారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్,



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

డీఈ మురళి, పాల్వంచ ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, ఎంపీవో నారాయణ, లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవో రామారావు, ఎంపీవో శ్రీనివాసరావు, చుంచుపల్లి ఎంపీడీవో రమేష్, ఎంపీవో సత్యనారాయణ, సుజాతనగర్ ఎంపీడీఓ వెంకటలక్ష్మి, ఎంపీవో ఖాన్ పాల్గొన్నారు.

## వివిధ పోస్టుల తుది మెరిట్ జాబితా విడుదల

*కొత్తగూడెం, ఆగస్టు 27 - ప్రభాతవార్త:*

జాతీయ బాల స్వస్త్ కార్యక్రమంలో భాగంగా ఇద్దరు వైద్యాధికారుల పోస్టుల భర్తీ కోసం ఈ ఏడాది మార్చి 28వ తేదీన నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, ఇందులో భాగంగా మెరిట్ లిస్టును సిద్ధం చేయడం జరిగిందని డీఎంహెచ్‌వో దయానందస్వామి తెలిపారు. ఈ జాబితాను డీఎంహెచ్‌వో కార్యాలయం నోటీస్ బోర్డులో ఉంచామని, అభ్యర్థులు ప్రొవిజినల్ మెరిట్ లిస్టుపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా ఈ నెల 30వ తేదీ వరకు తమ కార్యాలయంలో లిఖిత పూర్వకంగా సమర్పించాలని కోరారు.

## వజ్రోత్సవ వేడుకలకు రూ.13.45 లక్షల బిల్లులు చెల్లింపు

*కొత్తగూడెం మున్సిపాలిటీ, ఆగస్టు 27 - ప్రభాతవార్త:*



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ సీతాలక్ష్మి

వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ప్రధాన కూడళ్లలో విద్యుత్ దీపాలు, స్టేజీ ఏర్పాటు, ఇతర ఏర్పాట్లకు రూ.13.45 లక్షల బిల్లులు చెల్లింపులు చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. మున్సిపాలిటీలో శనివారం ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 8 నుంచి 22వ తేదీ వరకు వజ్రోత్సవ వేడుకలు జరిగాయని, ప్రధాన కూడళ్లలో పోస్టాఫీస్ సెంటర్, బస్టాండ్ సెంటర్, బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు పోయే మార్గంలో త్రివర్ణ విద్యుత్ బల్బులు ఏర్పాటు, స్టేజీల ఏర్పాటు, టీషర్ట్స్ కొనుగోలు, వాటర్ బాటిళ్ల సప్లై, స్టేజీలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయుట, వజ్రోత్సవాలు ఫ్లెక్స్, సర్టిఫికెట్లు, కండువాలు, కవి సమ్మేళనాలు ఫ్లెక్స్, కలెక్టర్ కార్యాలయం వద్ద ఫ్లెక్సీ తదితర వివిధ ఏర్పాట్లకు సంబంధించి రూ.13,45,325ల బిల్లును సంబంధిత ఏజెన్సీలకు చెల్లించామని వివరించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, కమిషనర్ నవీన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## విద్య కాశాయీకరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలి

*కొత్తగూడెం, ఆగస్టు 27 - ప్రభాతవార్త:*




మతం పేరుతో ప్రజల మధ్య విభజన రేఖను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, అందులో భాగంగానే శ్రీరామ జపం చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి దినేష్ శ్రీరంగరాజన్ అన్నారు. ఇదే సమయంలో విద్యను కేంద్రీకరించిన నూతన విధ్యావిధానాన్ని అమలు చేసేందుకు పూనుకుందని, ఆక్రమంలోనే నూతన జాతీయ విద్యావిధానాన్ని తెరపైకి తీసుకొచ్చిందన్నారు. అఖిలభారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర తృతీయ మహాసభలు శనివారం కొత్తగూడెం క్లబ్‌లో ప్రారంభమయ్యాయి. మహాసేభల ప్రారంభానికి ముందుగా ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. అమరవీరులకు నివాళులర్పించారు. ప్రస్తుతం ఉన్న విద్యావ్యవస్థను చిన్నాభిన్నం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రకు పూనుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆగరాజు, నాగేశ్వరరావు, గంగాధర్, వలీఉల్లా ఖాద్రీ, ధర్మేంద్ర, భాగం హేమంతరావు, తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, బాల మల్లేష్, ఉస్తెల సృజన తదితరులు పాల్గొన్నారు.



## జోడో పాదయాత్ర సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎడవల్లి

*కొత్తగూడెం, ఆగస్టు 27 - ప్రభాతవార్త:*

భద్రాచలంలో డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య అధ్యక్షతన డీసీసీ విస్రృత సమావేశం, డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జోడో పాదయాత్ర సమావేశంలో ముఖ్య అతిథిగా ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ పాల్గొని మాట్లాడారు. ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేపడుతున్న జోడో పాదయాత్రను జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని రాహుల్‌గాంధీ చేపడుతున్న ఈ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు రాహుల్‌గాంధీ చేస్తున్న మహోత్తరా యాత్ర జోడో యాత్ర అని, జిల్లా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో



నూకల రంగారావు, ఆంతోటి పాల్, గద్దల సత్యనారాయణ, ఆరీ, రాము నాయక్, రమేష్, బద్ది కిషోర్, మనోహర్, చంద్రగిరి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందిస్తుంది

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 27 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులకు పిల్లల విద్యా విధానంపై అవగాహన సదస్సును కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్పోరేట్ స్థాయిని మించిన విద్యా విధానం ప్రభుత్వ పాఠశాలల్లో అందుతుందని, తల్లిదండ్రులు ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను పంపించి వారి విద్యావిధానాన్ని మెరుగుపర్చే విధంగా ఉండాలని అన్నారు. అదే విధంగా ప్రరభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం వారిచే నియమించబడిన ఉపాధ్యాయులు ఉన్నారని, వారి విద్యావిధానాన్ని ప్రతీ ఒక్కరూ గౌరవించి వారికి సహకరించి తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపాలన్నారు., హెచ్ఎం ఖాసీంపాషా, టీచర్లు కృష్ణయ్య, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్యాలయాలు దేవాలయాలు : ఎమ్మెల్యే

పాల్వంచ, ఆగస్టు 27 - (ప్రభాతవార్త): ప్రభుత్వ వైద్యాలయాలు దేవాలయాలతో సమానమని, చికిత్స చేసే వైద్యులు ప్రాణం పోసే దేవుళ్లని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కరకవాగులో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేద ప్రజలకు సైతం వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు వందలాది కోట్లు నిధులు వెచ్చించి రాష్ట్ర వ్యాప్తంగా బస్తీదవాఖానాలు ఏర్పాటు చేశారన్నారు. అనంతరం కరకవాగులో విస్తృతంగా పర్యటించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో దయానందస్వామి, డాక్టర్ వహీదా, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కమిషనర్ శ్రీకాంత్, మురళి, తహసీల్దార్ కిలారు నాగేశ్వరరావు, టీఆర్ఎస్ నాయకులు రంగాప్రసాద్, రైతు సేమన్వయ సమితి కన్వీనర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు




## దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేయాలి

కొత్తగూడెం, ఆగస్టు 27 - (ప్రభాతవార్త):


వినతి పత్రం ఇస్తున్న టీవీపీఎస్ నాయకులు

సింగరేణి సంస్థ దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేయాలని టీవీపీఎస్ నాయకులు కోరారు. శనివారం సింగరేణి డైరెక్టర్ బలరాంను కలిసి వినతి పత్రాన్ని అందించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 25 వేల మంది దివ్యాంగులు ఉన్నారని, వారి అభివృద్ధికి సింగరేణి సంస్థ ఎక్కువ సీఎస్ఆర్ నిధులు కేటాయించాలని, వేలాది కార్మికుల జీవితాలతో ఉపాధి కల్పించి వెలుగులు నింపుతున్న సంస్థ దివ్యాంగులకు కూడా తోడుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండపనేని సతీష్, ట్ల రమేష్, కాటి నాగేశ్వరరావు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కొత్తగా 999 పింఛన్లు

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 27 - (ప్రభాతవార్త): లక్ష్మీదేవిపల్లి మండలంలోని 31 పంచాయతీల్లో కొత్తగా 999 మందికి కొత్త పింఛన్లు మంజూరైనట్లు అధికారులు స్పష్టం చేశారు. వీటిలో 639 మందికి వృద్ధాప్య, 245 మంది వితంతువులు, 93 మంది దివ్యాంగులకు, 20 మంది ఒంటరి మహిళలకు, ఇద్దరు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు త్వరలో పింఛన్ కార్డులు అందజేయడం జరుగుతుందని వారు చెప్పారు.

## అస్తవ్యస్తంగా గురుకులాల నిర్వహణ

**- కిన్నెరసాని గురుకుల కళాశాల ఘటన బాధ్యులపై చర్యలేవి**

పాల్వంచ, ఆగస్టు 27 - (ప్రభాతవార్త):



మాట్లాడుతున్న యెర్రా కామేష్

రాష్ట్రంలో గురుకులాల పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైందని, రెండు రోజుల కిందట కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన సమావేశానికి విద్యార్థులను క్యాటరింగ్‌కు పంపిన వారిపై నేటికీ చర్యలు తీసుకోకపోవడంలోని ఆంతర్యమేమిటని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు, కళాశాల నిర్వహణ పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గురుకులాల నుంచి వెళ్లిన తరువాత వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆరోపించారు. పాల్వంచ కిన్నెరసాని ట్రైబల్ గురుకుల కళాశాల విద్యార్థులు కొత్తగూడెం క్లబ్‌లో కేటరింగ్‌కు వచ్చి రెండు రోజులు అవుతున్న ఘటనకు సంబంధించిన బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఈ సమావేశంలో కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, జెట్టి ఆనందరావు, నాగేందర్, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## అనుమతులు తప్పనిసరి

పాల్వంచ, ఆగస్టు 27 - (ప్రభాతవార్త): గణేష్ మంటపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్ అన్నారు. శనివారం ఉత్సవ కమిటీ సభ్యులతో మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మంటపాల వద్ద ప్లాస్టిక్ వాడవద్దని, మట్టి విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, మంటపాల వద్ద పరిశుభ్రత పాటించాలని, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగాప్రసాద్, విద్యుత్ ఏఈ మౌలిక, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు, పోలీస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కమిషనర్ శ్రీకాంత్

## కవిత జోలికొస్తే ఊరుకునేది లేదు

**- టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 27 - (ప్రభాతవార్త):



కల్వకుంట్ల కవిత జోలికి వస్తే కాషాయ గుండాల్లారా ఖబడ్దార్ అంటూ ముక్తకంఠంతో టీబీజీకేఎస్ నాయకులు గొంతెత్తారు. ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, నాయకులు, ఉద్యోగులు పాల్గొని శనివారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కవితపై బీజేపీ నాయకులు నిరాధారంగా ఆరోపణలు చేస్తూ వారి ఇంటిపైకి అల్లరి మూకలతో బీజేపీ గుండాలు దాడికి పాల్పడిన సంఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎండీ రజాక్ నేతృత్వంలో టీబీజీకేఎస్ నాయకులు, ఉద్యోగులు, శ్రేణులు అధిక సంఖ్యలో రుద్రంపూర్ ప్రగతివనం పార్కు ఎదుట జంక్షన్‌లో సంఘీభావం తెలిపారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కుంభకోణంలో కవిత హస్తం ఉందని మీడియా సమావేశంలో చెప్పడం సరికాదని, నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు కృష్ణ, కూసన వీరభద్రం, గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎస్‌కే గౌస్, ఎండీ సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, నటరాజ్, సుద్దాల నరసింగం, రవీందర్, కేశవరెడ్డి, మోహన్‌రెడ్డి, గజ్జి శ్రీనివాస్, రాజశేఖర్, వెజ్జాల శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ కాలేజీ పేరులో తప్పులు సరిచేయండి

కొత్తగూడెం, ఆగస్టు 27 - (ప్రభాతవార్త):



జిల్లాలో నూతనంగా ప్రారంభం కానున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉర్దూలో రాయించిన పేరులో ఉన్న తప్పులను సరి చేయాలని మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా శనివారం ఒక ప్రకటనలో అధికారులను కోరారు. మెడికల్ కాలేజీ పేరులో జిల్లా పేరు భద్రాద్రి కొత్తగూడెం అని రాయాల్సి ఉండగా భద్రద్రి కొట్టగూడెం అని తప్పుగా రాయించారని, మెడికల్ విద్యను బోధించే, బోధనా కాలేజీ పేరు తప్పుడు తడకలుగా రాయించి ఉర్దూభాషను అపహస్యం చేస్తున్నారని, అధికారులు వెంటనే స్పందించి పేరు సరిచేయించాలని సూచించారు.




## బ్యూటీషియన్, మగ్గం, టైలరింగ్ ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభం

కొత్తగూడెం, ఆగస్టు 27 - (ప్రభాతవార్త):


శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న జీఎం బసవయ్య

బ్యూటీషియన్, మగ్గం, టైలరింగ్, ఉచిత శిక్షణ తరగతులను క్రమం తప్పకుండా హాజరై ఆర్థికంగా ఎదగాలని జీఎం పర్సనల్ కే.బసవయ్య అన్నారు. సింగరేణి కార్పొరేట్ ఏరియా సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం బ్యూటీషియన్, మగ్గం, టైలరింగ్ శిక్షనా తరగతులను ఆయన ప్రారంభించారు. కార్మిక కాలనీలు, పరిసర ప్రాంతాలను అభివృద్ధి పర్చాలనే సదుద్దేశంతో ఈ వృత్తి విద్యా కోర్సులలో ఉచితంగా శిక్షణ ఇస్తుందని అన్నారు. కార్మిక కుటుంబ మహిళలు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వృత్తి విద్యా కోర్సులను సక్రమంగా ఉపయోగించుకొని క్రమం తప్పకుండా హాజరై కోర్సు పూర్తి చేసి మంచి శిక్షణ పొంది వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. సీనియర్ పీవో బేతిరాజు, సేవా సెక్రటరీ మునీల, షరీఫ్, సుజాత, మీనాకుమారి, రాజేశ్వరి, బిందు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితపై అసత్య ఆరోపణలను ఖండిస్తూ కేంద్రం దిష్టిబొమ్మ దగ్ధం

కొత్తగూడెం, ఆగస్టు 27 - (ప్రభాతవార్త):



నిజామాబాద్ ఎమ్మెల్సీ, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై అసత్య ఆరోపణలను ఖండిస్తూ కొత్తగూడెంలో సింగరేణి కాలరీస్ హెడ్డాఫీస్ ఎదుట బీజేపీ దిష్టిబొమ్మను శనివారం దగ్ధం చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే కవితపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. టీబీజీకేఎస్ కార్పొరేట్ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవితపై వస్తున్న అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో జేబీ మోహన్, మధుసూదన్‌రావు, జాన్సన్ సుధాకర్, వలస కుమార్, రామలక్ష్మణరెడ్డి, శంకర్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వాలే

## -ఏఐసీసీ సెక్రెటరీ రోహిత్ చౌదరి



భద్రాచలం ప్రభాతవార్త :

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య అధ్యక్షతన డిసిసి విస్తృత కార్యవర్గ సమావేశం శనివారం స్థానిక శుభం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏఐసిసి సెక్రటరీ రోహిత్ చౌదరి హాజరై మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విషయాన్ని ఢిల్లీలో కూడా చాలా సందర్భాల్లో ప్రస్తావన వచ్చిందని ఆ ప్రస్తావనకి కారణాన్ని శనివారం ఇలా కాంగ్రెస్ జన సంద్రాన్ని కళ్ళ ముందు చూస్తున్నానని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో విజయ దుందుభి మోగించే విధంగా భద్రాద్రి కొత్తగూడెం నుంచే పునాది పడే సూచనలు మిమ్మల్ని చూస్తుంటే నాకు అర్థం అవుతుందని, ముఖ్యంగా జిల్లా అధ్యక్షులుగా ఉన్న పొదెం వీరయ్య నాయకత్వం చాలా బాగుందని, అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలబడి జిల్లా కాంగ్రెస్‌కు పెద్దదిక్కుగా ఆయన ఉండటం చాలా సంతోషకరమైన విషయమని, ఇలాంటి నికార్సైన నాయకుడు మీకు దొరకటం జిల్లా కార్యకర్తలు చేసుకున్న అదృష్టమని, జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అందరూ ఇలాగే రెట్టింపు ఉత్సాహంతో సెప్టెంబర్ 4వ తారీఖున ఛలో ఢిల్లీ కార్యక్రమానికి కూడా మీరు అందరూ అత్యధిక సంఖ్యలో హాజరై ప్రజలు ఎదుర్కొంటున్న నిత్యవసర ధరల సమస్య పెట్రోల్, డిజిల్, వంటగ్యాస్, కరెంటు చార్జీల మోతకు వ్యతిరేకంగా పోరాటానికి మీ గొంతు కలపాలని ప్రతి కార్యకర్తకి పిలుపునిచ్చారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, యడవల్లి కృష్ణా, బాలశౌరీ, జిల్లా మహిళ కాంగ్రెస్ తోట దేవిప్రసన్న, జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవి, జిల్లా ఎస్‌టి సెల్ అధ్యక్షులు సములు నాయక్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఏలూరి కోటేశ్వరరావు, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహామ్మద్ ఖాన్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు తుమ్మ రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు లక్కినేని సురేందర్‌రావు, భూక్యా దళ్‌సింగ్‌నాయక్, జడ్పీటీసీ సున్నం నాగమణి, జడ్పీటీసీ ఇర్ప శాంత, ఎంపీపీ కోదండరామయ్య, బుడగం శ్రీనివాస్, బోగాల శ్రీనివాస్ రెడ్డి, బలుసు సతీష్, రంగారావు, హనుమంతు, చింతిరాల సుధీర్ సరేళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్, రసమల రాము, యాడారి ప్రదీప్, మణి, సతీష్, ప్రసాద్, రవి, అన్ని మండలాల, అన్ని నియోజకవర్గల నాయకులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.

# విద్యార్థులు బాల్యం నుండే చదువులపై దృష్టి కేంద్రీకరించాలి -ఏఎస్పీ రోహిత్‌రాజ్

## -వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 2500ల పుస్తకాలు అందజేత



భద్రాచలం, ప్రభాతవార్త :

విద్యార్థులు బాల్యం నుంచే చదువులపై దృష్టి కేంద్రీకరించాలని భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ అన్నారు. భద్రాచలంలోని నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 400ల మంది విద్యార్థులకు 2500 నోట్ పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఏఎస్పీ రోహిత్‌రాజ్ లాంఛనంగా వాటిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. నేటి సమాజంలో విద్యార్థులు ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడకూడదని, ప్రాధమిక విద్య నుండి చదువుపై దృష్టి సారిస్తే లక్ష్యాలను సాధించవచ్చునని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మించిన నన్నపనేని మోహన్ స్పూర్తితో మీరు సైతం ఉన్నత శిఖరాలకు చేరి పాఠశాలకు మీ వంతు సహాకారం అందించాలని కోరారు. యవ్వన దశలో విద్యార్థులు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని లేదంటే వారిపై చట్టపరంగా ఫోక్సో కేసును నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొన్నేళ్ళుగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, ఎగ్జామినేషన్ ప్యాడ్లు తదితర వాటిని అందజేయడం అభినందనీ యమన్నారు. అలాగే వసుధ తన సామాజిక కార్యక్రమాల్లో భాగంగా ఏజెన్సీలోని నిరుపేదలకు ఆపద సమయంలో ఆదుకోవడం ప్రతిభ చూపిన విద్యార్థులకు చేయుత నిచ్చి అండగా నిలవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు, ఎస్కె షరీఫ్, పాల్గొన్నారు.

# ఫ్యూచర్ స్కాలర్స్ ఒలంపియాడ్ ప్రతినిధులు ముందుకురావడం అభినందనీయం

కొత్తగూడెం, ఆగస్టు 27 - ప్రభాతవార్త:



ఆర్థిక పరిస్థితులు కారణంగా ఎంబీబీఎస్, ఐఐటీ విద్యను అభ్యసించలేకపోతున్న విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించి ఉన్నత విద్యను అందించేందుకు సహాయ, సహకారాలు అందించడానికి ఫ్యూచర్ స్కాలర్స్ ఒలంపియాడ్ ముందుకురావడం అభినందనీయమని రాష్ట్ర వైద్య శాఖ సంచాలకులు గడల శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఫ్యూచర్ స్కాలర్స్ ఒలంపియాడ్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. నేటి సమాజంలో ఐఐటీ, నీట్ పరీక్షలకు పట్టణ ప్రాంత ప్రజలు మాత్రమే ఎక్కువగా అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తే మంచి ఉన్నత స్థితికి రావాలనే లక్ష్యంతో ఐఐటీ పూర్వ విద్యార్థులు స్థాపించబడిన ఫ్యూచర్ స్కాలర్స్ అకాడమీ ద్వారా ఆర్థిక సాయం అందించడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సీఈవో ఊడల సాయిసుశ్రీత్, వీవీ మధుకర్, జి.లక్ష్మయ్య, వీఎం సుశీల్ జేవీయర్, జి.శ్రీరాములు, జే. అచ్యుతరావు, ఎంఎస్‌ఎస్ దొర్రై, యాసా అప్పారావు, సురేష్‌బాబులు పాల్గొన్నారు.

# సమరయోధుల స్ఫూర్తితో దేశాభివృద్ధికి తోడ్పడండి

## - జిల్లా కలెక్టర్ అనుదీప్

ములకలపల్లి, ఆగస్టు 27 - ప్రభాతవార్త:



స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ దేశాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ములకలపల్లి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయం ఆవరణలో జరిగిన వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొని జ్యోతిప్రజ్వలన చేశారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు స్వాతంత్ర్య ఉద్యమ ఘట్టాల నేపద్యాన్ని కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. అదే విధంగా 1947 నుంచి 2022 వరకు జరిగిన పార్లమెంట్ సమావేశాల మూవీ ప్రదర్శనను కలెక్టర్ ఎంతో ఆసక్తిగా తిలకించారు. అనంతరం వజ్రోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరభద్రం, ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎంపీపీ మాట్ల నాగమణి, జెడ్పీటీసీ సున్నం నాగమణి, ఎంపీవో లక్ష్మయ్య, ఎంపీటీసీలు శనగపాటి మెహరామణి, తాటి సునీత, తులసి, సర్పంచ్‌లు బీబినేని భద్రం, గొల్ల పెంటయ్య, బైటి రాజేష్, వాడే నాగరాజు, గడ్డం భవానీ పాల్గొన్నారు.

# అందరూ సమన్వయంతో పనిచేయాలి

## -మణుగూరు ఏరియా అన్ని విభాగాలను పరిశీలించిన జీఎం వెంకటేశ్వరరెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు27:



అన్ని విభాగాల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని మణుగూరు ఏరియా జీఎం జి. వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని అన్ని విభాగాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తమ దగ్గరకు వచ్చే ఉద్యోగులు, కాంట్రాక్టర్లకు తగిన రీతిలో సమాధానాలు చెప్పాలన్నారు. ఎప్పటికప్పుడు తమకు కేటాయించిన పనుల బాధ్యతలను పూర్తి చేయాలన్నారు. అన్ని డిపార్టుమెంట్‌లకు కావాల్సిన సదుపాయాలు, ఫర్నిచర్‌ను సమకూర్చేలా ఏర్పాట్లు చేస్తానన్నారు. రిటైర్మెంట్ ఉద్యోగులకు వచ్చే బెనిఫిట్స్‌ను సకాలంలో అందేలా పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి. లలిత్‌కుమార్, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ జిల్లా పర్యటన

కొత్తగూడెం, ఆగస్టు 27 - ప్రభాతవార్త:

రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు శనివారం జిల్లాలోని పాల్వంచలో పర్యటించారు., ఈ పర్యటనలో నూతనంగా నిర్మాణం చేపట్టిన మెడికల్ కాలేజీని సందర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదటి విడతలో కొత్తగా 8 మెడికలన కాలేజీలు సీఎం కేసీఆర్ మంజూరు చేశారని, దానిలో భాగంగా కొత్తగూడెంలో మెడికల్ కాలేజీ మంజూరు చేయడం పట్ల సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. 500 పడకల ఆస్పత్రి, 150 విద్యార్థులను డాక్టర్లుగా తీర్చిదిద్దే ఒక మెడికల్ కాలేజీ పూర్తి చేసుకొని ఈ అకాడమీ ఇయర్ విద్యార్థులు ప్రవేశాలకు ఎస్ఎంసీ కూడా అనుమతులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి: జిల్లా ఎస్పీ వినీత్

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 27 - ప్రభాతవార్త:



గణేష్ ఉత్సవ కమిటీలు, అన్ని మతాల పెద్దలతో ఎస్పీ కార్యాలయంలో పీస్ కమిటీ మీటింగ్‌ను జిల్లా ఎస్పీ వినీత్ నిర్వహించారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. గణేష్ నవరాత్రుల్లో భాగంగా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని కోరారు. గణేష్ విగ్రహ ప్రతిష్టల కోసం ఏర్పాటు చేసే మంటపాల వద్ద నిత్యం బాధ్యతగా కమిటీ సభ్యులు ఉండాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ ఉత్సవ కమిటీలు, అన్ని మతాల పెద్దలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కేఆర్‌కే ప్రసాద్, కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, సీఐలు రమాకాంత్, సత్యనారాయణ, రాజు, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రికాషన్‌డోస్ నూరుశాతం పూర్తి చేయాలి

కొత్తగూడెం, ఆగస్టు 27 - ప్రభాతవార్త:

కోవిడ్ నియంత్రణ చర్యల్లో భాగంగా ప్రికాషన్ డోస్ ప్రక్రియను వేగవంతం చేసి నూరుశాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం ఆయన టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కోవిడ్ నియంత్రణలో భాగంగా మొదటి, రెండవ డోస్‌లను దిగ్విజయంగా నూరుశాతం పూర్తి చేశామని, అదే స్పూర్తితో ఈ నెల 29వ తేదీ నుంచి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ ప్రికాషన్ డోస్ వేయాలని చెప్పారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సినేషన్ వేసే విధంగా చర్యలు చేపట్టాలని, పెండింగ్ ఉన్న గ్రామాలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ప్రికాషన్ డోస్ వేయాలన్నారు. ప్రికాషన్ డోస్ దాదాపు 8.30 లక్షల మందికి వేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 78 వేల మందికి మాత్రమే వ్యాక్సినేషన్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఎంహెచ్‌వో దయానందస్వామి, వ్యాక్సినేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగేందర్, డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, జెడ్పీ సీఈవో విద్యాలత తదితరులు పాల్గొన్నారు.




## లీకేజీలను గుర్తించి వెంటనే పరిష్కరించాలి

### మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి

కార్పొరేషన్ ఆగస్టు 27 ప్రభాతవార్త



వాటర్ లీకేజీ ఏ ప్రదేశాల్లో ఉన్నాయో గుర్తించి వాటిని తొందరగా పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం మున్సిపల్ వాటర్ సప్లై , మిషన్ భగీరథ పంప్ ఆపరేట్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డివిజన్ వారీగా వాటర్ లీకేజ్ ఏ ప్రదేశాల్లో ఉన్నాయో గుర్తించి పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. వాటర్ ట్యాంక్‌లో వచ్చే సమయాన్ని డివిజన్లోకి వదిలే సమయాన్ని నిర్దేశించవలసిందిగా ఆదేశించారు. డివిజన్లలో ఏ ప్రాబ్లం వచ్చిన త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ, మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఈఈ రంజిత్, డిఈ రంగారావు, డిఈ నవ్యజ్యోతి, డిఈ స్వరూపరాణి, మున్సిపల్ పంప్ ఆపరేటర్స్, మిషన్‌భగీరథ పంప్ ఆపరేటర్స్ పాల్గొనటం జరిగింది.

## ప్లాస్టిక్‌రహిత ఖమ్మంగా అందరూ పాటుపడాలి

### మేయర్ పునుకొల్లు నీరజ

కార్పొరేషన్ ఆగస్టు 27 ప్రభాతవార్త

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 55వ డివిజన్ నందు శనివారం స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య ఆధ్వర్యంలో జ్యూట్‌బా ్యగులను పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటుపడాలని, పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా జ్యూట్ బ్యాగులను పాఠశాల పేరిట అందించారు. స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల యాజమాన్యం మంచి ఆలోచనతో పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ కవర్లను నిషేధించి జ్యూట్ బ్యాగులను విద్యార్థులకు తల్లిదండ్రులకు అందజేయడం శుభపరిణామం అన్నారు. అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్లాస్టిక్ కవర్లు వాడటం వల్ల తీవ్రమైన నష్టం జరుగుతుందని, ప్లాస్టిక్ వాడకం వల్ల భూమి మీద వ్యర్థాలు పెరిగిపోతున్నాయని తద్వారా మట్టి కాలుష్యం, నీటి కాలుష్యం వివిధ రూపాల్లో ప్రభావం చూపుతున్నాయని, విద్యార్థులు పర్యావరణంపై అవగాహన కలిగి ఉండి దాన్ని కాపాడాల్సిన బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, 55, 56 డివిజన్ కార్పొరేటర్లు మోతారపు శ్రావణి సుధాకర్, పైడిపల్లి సత్యనారాయణ, రోహిణి పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులకు జ్యూట్‌బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.




## కేసీఆర్.. మీ జీతాలు పెంచుకున్నారు.. మా కాస్మొటిక్, మెస్‌ఛార్జీలు ఎప్పుడు పెంచుతారు

### కలెక్టర్ కార్యాలయం ఎదట

### పిడిఎస్‌యు ఆందోళన

ఖమ్మం ప్రభాతవార్త ఆగస్టు 27




వసతి గృహ సమస్యల పరిష్కారం కోసం కాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్, వారి ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు పెంచుకోవడంలోనే మక్కువ చూపుతున్నారని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నామాల ఆజాద్, వెంకటేశ్వర్లు విమర్శించారు. వసతిగృహ విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ పాత బస్టాండ్ నుంచి బాబురావు పెట్రోల్‌బంక్, పాత ఎల్‌ఐసి ఆఫీస్, జెడ్పీ మీదుగా కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర వ్హించారు. ధర్నా తర్వాత సమస్యల పరిష్కారం చేయాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన విద్యార్థి సంఘాలను కిందిస్థాయి సిబ్బంది లోపలికి అనుమతించకపోవడంతో అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ ముందు కూర్చోని విద్యార్థి సంఘం నాయకులు మౌనంగా నిరసన తెలిపారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అడిషనల్ కలెక్టర్ మధుసూదన్‌కు అందించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచని ప్రభుత్వం వారి జీతాలు పెంచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకుల, వసతిగృహ విద్యార్థులు తినే ఆహారం మీరు కానీ మీ ప్రజా ప్రతినిధులు కానీ తింటారా అని వారు ప్రశ్నించారు. ఆరునెలల నుండి విద్యార్థులకు పెండింగ్‌లో ఉంచిన కాస్మొటిక్, మెస్ ఛార్జీలను విడుదల చేయకుండా కేవలం కాంట్రాక్టు బిల్లులు విడుదలలో కేసీఆర్ ప్రభు త్వం నిమగ్నమైందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఆరు సంవత్సరాల క్రితం నుండి డైట్, కాస్మొటిక్ ఛార్జీలు ప్రభుత్వం పెంచక పోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనారోగ్యాలపాలవుతున్నారని, ఫుడ్‌పాయిజన్ అవుతున్నా కనిపించటం లేదా అని వారు ధ్వజమెత్తారు. గత పది సంవత్సరాల నుండి విద్యార్థులకు ట్రంకుపెట్టెలు, ప్రతిసంవత్సరం ఇవ్వాల్సిన గ్లాసులు, ప్లేట్స్ కూడా అందించకపోవడమేనా బంగారు తెంగాణా అంటే అని ధ్వజమెత్తారు. వసతిగృహాలకు కాంపౌండ్ వాల్సు కూలిపోయిన నిర్మించడం లేదన్నారు. ప్రభుత్వ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను వసతిగృహాలకు కేటాయించానలి కోరారు. ప్రతి వసతిగృహంలో నెలకోసారి మెడికల్ క్యాంపులు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యాలపట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. తక్షణమే వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు, వసతిగృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని లేని ఎడల పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు మురళి, సతీష్, నాయకులు కార్తీక్, శివ, ధరావత్ రాంబాబు, కరణ్, పృథ్వీ, మల్సూర్, నిహారిక, జమున, కృష్ణకుమారి పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### మండుతున్న ధరలకు

### నిరసనగా కాంగ్రెస్ భారీ సభ

ప్రభాతవార్త ప్రత్యేకప్రతినిధి, ఖమ్మం

దేశ వ్యాప్తంగా అంతులేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పాటు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేస్తోంది. ఈ సందర్భంగా సెప్టెంబర్ 4వ తేదీన ఢిల్లీలో ఆ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తెలిపారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలు, నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ కమిటీతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఖమ్మం జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు ఛలో ఢిల్లీ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 4వ తేదీన అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున ఢిల్లీ బయలుదేరి రావాలని ఆయన కోరారు. నిత్యవసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయని ప్రజల బాధలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. మండలాల వారీగా వచ్చే నాయకుల పేర్లను జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, కళ్ళెం వెంకటరెడ్డి, మట్టెగురవయ్య, కొమ్మినేని రమేష్‌బాబు, స్వర్ణ నరేందర్, నున్నా కృష్ణయ్య, తలారి చంద్రప్రకాష్, పెద్దబోయిన దుర్గాప్రసాద్, కాసర చంద్రశేఖర్‌రెడ్డి, కాపా సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## యూత్ జోడో - బూత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### జాతీయ యువజన కాంగ్రెస్

### కార్యదర్శి రమేష్‌బాబు

ప్రభాతవార్త ప్రత్యేకప్రతినిధి, ఖమ్మం

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడంలో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని, ఇందుకోసం యువత కష్టపడి పనిచేయాలని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి రమేష్‌బాబు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ సూచనల మేరకు దేశవ్యాప్తంగా యూత్‌జోడో బూత్‌జోడో అనే పేరుతో విస్తృత కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. శనివారం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్లపల్లి సంతోష్ అధ్యక్షతన జరిగిన యూత్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో ఐదుగురు



సభ్యులతో కూడిన ఒక కమిటీని వేసి ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ విజయం కోసం పాటుపడే విధంగా తయారు చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అని ఆయన అన్నారు. డబ్ల్యుఐటిహెచ్ ఐవైసి యాప్‌లో నూతనంగా కొత్త ఆప్షన్ తెచ్చారని వారు తెలిపాఉ. ప్రతి బూత్ నుండి 5గురు సభ్యులు బూత్‌కమిటీగా ఏర్పాటు చేయాలని కోరారు. ఖమ్మం జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని యువజన కాంగ్రెస్ కమిటీల పనితీరును సమీక్షించారు. పదవులు పొంది ఇంట్లో కూరు ్చంటే కుదరదు అని అన్నారు. పనిచేసే వారికి పదవులు ఇస్తామన్నారు. ఈనెల 28వ తేదీన మునుగోడులో జరగబోయే స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌లో జిల్లా కార్యవర్గ సభ్యులు, అసెంబ్లీ కార్యవర్గం, మండల కార్యవర్గం పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు బానోత్ సైదేశ్వరరావు, బిచ్చాల అన్వేష్, బోజెడ్ల రాహుల్, పాలేరు, మధిర, సత్తుపల్లి, వైరా అసెంబ్లీల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లం మహేష్‌యాదవ్, నవీన్‌రెడ్డి, మళోత్ హుస్సేన్, పమ్మి అశోక్, వైరా ఉపాధ్యక్షులు ధారావత్ వినోద్, ఖమ ్మం అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొండూరి ఉదయ్‌కిరణ్, మధిర అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రాజీవ్‌గాంధీ తదితరులు పాల్గొన్నారు.




# కల్వకుంట్ల కవిత జోలికి వస్తే ఊరుకోం

**-మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు**

**-బీటీజీకేఎస్ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు27:*

టీబీజీకేఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఢిల్లీలో బీజేపీ నాయకులు చేసిన తప్పుడు, అసత్య ఆరోపణలను ఖండిస్తూ హైదాబ్రాద్‌లో కవిత ఇంటిపై అల్లరి మూకల దాడికి నిరసనగా శనివారం మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో కూనవరం రైల్వే గేట్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు మాట్లాడుతూ కల్వకుంట్ల కవితపై బీజేపీ నాయకులు తప్పుడు



ఆరోపణలు చేస్తున్నారని, కవిత జోలికి వస్తే ఊరుకోమని తగిన బుద్ధి చెపుతామన్నారు. ఢిల్లీ మద్యం పాలసీ కుంబకోణంలో కవిత హస్తం ఉందని నిరాధారంగా బీజేపీ నేతలు అసత్య ఆరోపణలు చేయడం, ఇంటిపై అల్లరి మూకలతో దాడికి పాల్పడిన తీరు ఒక పథకం ప్రకారమే జరిగిందని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీజేపీ చేస్తున్న అవినీతిని సీఎం కేసీఆర్ ప్రశ్నిస్తున్నారనే ఉద్దేశంతో కేసీఆర్‌ను ఎదుర్కొనే సత్తాలేక ఇలాంటి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, బ్రాంచి నాయకులు కోటా శ్రీనివాసరావు, కాపా శివాజీ, వర్మ, సీహెచ్‌వీ రెడ్డి, బానోత్ కృష్ణ, సీహెచ్ అశోక్, బి. వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు జి. కోటేశ్వరరావు, ఏనిక ప్రసాద్, అన్నిగనుల ఫిట్ కమిటీల సభ్యులు, పెద్ద ఎత్తున టీబీజీకేఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్టీసీ ఆధ్వర్యంలో రక్తదానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు27:*




మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపోమేనేజర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత సామాజిక కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని ఆదర్శంగా నిలువాలన్నారు. ఈ రక్తదాన శిభిరంలో స్వచ్ఛందంగా పాల్గొన్న విద్యార్థులు, ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కాంతారావు, మణుగూరు డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ కనకదుర్గ, సూపరిండెంట్ జేవీఎస్ మూర్తి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ బి. సైదులు, డీఐవీపీ రెడ్డి, గణేష్, జీఎన్‌రావు, సుగుణకుమారి, కేఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష కోసం అదనపు బస్సు సర్వీసులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు27:*



మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో పోలీస్ కాన్స్టేబుల్ పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యార్థం అదనపు బస్ సర్వీసులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ బి. శ్రీనివాస్‌రావు తెలిపారు. ఆయన శనివారం విలేకర్లతో మాట్లాడారు. మణుగూరు ఆర్టీసీ డిపో నుంచి పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సర్వీసులు నడుపుతామని, అభ్యర్థులు ఆర్టీసీ బస్సు సర్వీసులను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## మృతుని కుటుంబానికి న్యాయం చేయాలి

**-మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు27:*

భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) ఉద్యోగి శీలం మధుసూదన్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో శనివారం మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు టీఆర్ఎస్‌పార్టీ నాయకులతో కలిసివెళ్లి మృతదేహానికి సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మృతుని కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకొని న్యాయం చేయాలని బీటీపీఎస్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ కార్యదర్శి బొలిశెట్టి నవీన్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు



## జీఎం(ఎంఅండ్‌పీ)రమేశ్‌రావుకు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు27:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో జీఎం (మార్కెటింగ్అండ్ ప్రొక్యూర్మెంట్)ఎ.రమేశ్‌రావు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం జీ. వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఏరియా అధికారులు జీఎం రమేశ్‌రావును ఘనంగా సన్మానించారు. ఏరియా ఎస్వోటూ జీఎం డి. లలిత్‌కుమార్, ఏజీఎంలు ఫిజిరాల్డ్, డి. వెంకటేశ్వర్లు, ఏఎస్‌వో వెంకట రమణ, డీజీఎంలు ఎస్.రమేష్, ఎం. నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాయన్నపేటకు మౌళిక సదుపాయాలు కల్పించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు27:*



మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలోని రాయన్నపేట గ్రామానికి మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావుకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, మంగీలాల్, సంజీవరావు, గ్రామస్తులు కుంజా దేవేందర్, కె.రమేష్, కె.పవన్, ఆనంద్, ఎం.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుని కుమారునికి ప్రోత్సాహక పురస్కారం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు27:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-4గనిలో వెల్డర్‌గా పనిచేసే గుజ్జల రాజు కుమారుడు గుజ్జల కిరణ్‌కుమార్‌కు లక్షల రూపాయల నగదును ప్రోత్సాహక పురస్కారంగా ఏరియా జీఎం జి. వెంకటేశ్వరరెడ్డి చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఐఐటీ బెనారస్ నందు గుజ్జల కిరణ్‌కుమార్ బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న ప్రోత్సాహకంగా లక్ష రూపాయాలలు పురస్కారం అందజేసినట్లు ఏరియా డీజీఎం (పర్సనల్) తెలిపారు. పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, సెక్యూరిటీ ఆఫీసర్అబ్దుల్ షబీరుద్దీన్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు, డి. వీరభద్రయ్య, కోటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండకు తరలిన బీజేపీ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు27:*

పినపాక నియోజకవర్గ బీజేపీ నాయకులు శనివారం హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మూడవ విడత ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు సభకు భారీఎత్తున తరలివెళ్లారు. మణుగూరు, అశ్వాపురం, పినపాక, బూర్గంపాడు, ఆళ్లపల్లి, గుండాల, కరకగూడెం మండలాల నుంచి ప్రత్యేక బస్సుల్లో, సొంత వాహనాలలో సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు జంపన సీతారామరాజు, పున్నం భిక్షపతి, కుంజా రమకృష్ణ, లింగంపల్లి రమేష్, మేరుగు రవీందర్, దాట్ల రామకృష్ణంరాజు, సాంబ, కిషోర్‌బాబు, నాగేషు, గనపవరం వెంకటేశ్వర్లుతో పాటు ఆయా మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సింగరేణిలో కుటుంబ దినోత్సవం

ఇల్లెందు, ప్రభాతవార్త :
సింగరేణి ఇల్లెందు ఏరియాలో శనివారం కుటుంబ దినోత్సవం (ఫ్యామిలీడే) ఘనంగా నిర్వహించారు. ఇల్లెందులోని జేకే కాలనీ సీఈఆర్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం మాటాల్డఉతూ ఈ కుటుంబ దినోత్సవంలో మహిళలందరూ ఎంతో ఆనందంతో ఉత్సాహం తో జరుపుకోవడం ఆనందంగా ఉంద˘న్నారు. హాజరైన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు గనులలో, విభాగాలలో పనిచేసే



సమయంలో తమ సహకారాన్ని అందిస్తున్నారని వారు ఉత్సాహంగా తమతమ విధులను ఉద్యోగులు నిర్వహిస్తున్నా రని అదే రీతిలో అధిక ఉత్పత్తికి కూడా సహకరిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో డీజీఎంపర్సనల్ జీవీ మోహన్



రావు, సీనియర్ పర్సనల్ దికారి జి.శ్రీహరి, సంక్షేమాధికారి సాయిస్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, సేవా కార్యదర్శి ఎండి ఫాతిమా, సీఈఆర్ క్లబ్ కోఆర్డినేటర్ రామచందర్, క్లబ్ కమిటీ సభ్యుడు శ్రీకాంత్, సేవా సమితి, సేవా సభ్యులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి ఆకస్మిక తనిఖీ

ఇల్లెందు, ప్రభాతవార్త :
ఇల్లెందు కోర్టు పరిసరాలను, కోర్టును మరింత పరిశుభ్రంగా ఉంచుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్ సూచించారు. శనివారం ఆయన ఇల్లెందు కోర్టును ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసుల సత్వర పరిష్కారానికి మరింతగా కృషి చేయాలని సూచించారు. న్యాయవాదులు కూడా కోర్టుకు సహకరించి పరిశుభ్రతలో పాలుపంచుకోవాలని తెలిపారు. కోర్టు భవనాల మరమ్మతులు త్వరలోనే చేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇల్లెందు జూనియర్ సివిల్ జడ్జి మీసాల వెంకటేశ్వర్లు,



అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ముఖేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.మహేష్, లోక్అదాలత్ సభ్యులు దంతాల ఆనంద్, న్యాయవాదులు ఉమా, రబ్బాని, సూర్నపాక సత్యనారాయణ, సీఐ రాజు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి : సీఐ రాజు

### - నిబంధనలు అతిక్రమిస్తే నిర్వహాకులపై చర్యలు తప్పవు

ఇల్లందురూరల్,ప్రభాతవార్త:
వినాయక చవితి సంరద్భంగ తొమ్మిది రోజులపాటు నిర్వహించే గణేష్ నవరాత్రుల కోసం ఏర్పాటు చేసుకునే మండపాలకు పోలీసుశాఖతోపాటు, మున్సిపల్, పంచాయతీ, విద ్యుత్‌శాఖలను తప్పని సరిగా అనుమతి పొందాలని సీఐ రాజు తెలిపారు. ఈ మేరకు అయన విలేకర్లతో మట్లాడుతూ, మండప ఏర్పాటు నిర్వహకులు ఉత్సవాలు ముగిసే వరకు అప్రాంతంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకున్న వారే బాధ్యత వహించాలన్నారు. ఇక కమిటి వారు వారు ఏర్పాటు చేసే మండపాల స్థలం వివరాలు, సంబందిత యజమాని పేరు, వారి అనుమతి పత్రం, విద్యుత్‌శాఖ నుంచి విద్యుత్ వినియోగం కోసం పొందిన అనుమతి, ఇక గ్రామ కూడళ్ళలో మండపాలు ఏర్పాటు చేస్తే పోలీసులకు తప్పని సరిగా తెలియజేయాల్సి ఉంటుంది. రోడ్డును బ్లాక్ చేస్తు ఏలాంటి మండపాలను ఏర్పాటు చేయరాదు, సౌండ్‌సిస్టమ్ ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసు అనుమతి తీసుకోవాలి, మండపాల ఏర్పాటుకు తప్పని సరిగా మీ-సేవా లేక ఈ సేవాలో ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలి, విద్యుత్‌శాక పర్మిషన్ లేటర్, స్థల యజమని అనుమతి పత్రం, మున్సిపల్, పంచాయతీ అనుమతి పత్రం వీటిన్నింటితో పోలీసు స్టేషనులో కమిటీ పేరు నమోదు చేయించుకోవాలన్నారు.

*మండపాల వద్ద పాటించాల్సి నిబంధనలే...*

మండలపాల వద్ద ఆగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రమాదవశాతుత అగ్ని ప్రమాదం జరిగితే వాటిని నివారించేందుకు తప్పని సరిగా మండపాల వద్ద నీళ్ళ డ్రమ్ములు, ఇసుక బక్కెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రాత్రివేళ తప్పని సరిగా కచ్చతంగ ఇద్దరు వ్యక్తులు ఉండాలని, వారి పేర్లు, సెల్ నంబర్లు స్టేషన్‌లో నమోదు చేయించాలి, మండపాల నిర్వహకుల పేర్లు, సెల్ నంబర్లు కచ్చితంగ స్టేషన్‌లో నమోదు చేయించాలి. సీసీ కెమెరాలు ఉంటే ఏర్పాటు



చేసుకోవాలి, డిజే సౌండ్ సిస్టమ్‌కు, బూర మైకులకు అనుమతి లేదు, కేవలం రెండు బాక్సులకు మాత్రమే అనుమతి ఉంది, నిమర్జన తేది, ఎక్కడ చేసేది, విగ్రహం ఎత్తు, తెలపాలి, ఎట్టి పరిస్థితిలో బాణాసంచాను వినియోగించవద్దు, నిమర్జనం చేసే చెరువు, వాగు ప్రాంతాతన్ని తెలియజేయాల్సి ఉంది. నిబంధనలు పాటించి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతవరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ముగించుకోవాలని ప్రజలకు, నిర్వహకులకు విజ్ఞప్తి చేశారు.

## సెప్టెంబర్‌లో భారత్‌జోడో యాత్ర



టేకులపల్లి, ఆగస్టు27 ప్రభాతవార్త:
సెప్టెంబర్ నెలలో రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో భారత్ జోడో యాత్ర ప్రారంభిస్తారని యాత్రను ప్రజలు విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు లక్కినేని సురేందర్‌రావు తెలిపారు. ఆనంతరం కాంగ్రెస్ పార్టీ ఎఐసిసి సెక్రటరి రోహిత్ చౌదరి, మాజి కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్‌లు మాట్లాడారు. ఆనంతరం వారిని శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు దళ్‌సింగ్, గుండా నరసింహారావు, పులి సైదులు, లక్కినేని సాయికృష్ణ, ఎంపీటీసి రామకృష్ణ, నాయకులు నాగేంద్రబాబు, వెంకటేశ్వర్లు, వెంకట్, చంటి, రాంబాబు, హరిలాల్ ఇస్లావత్ సాయి తదితరులు పాల్గొన్నారు

## మైనార్టీలో సీట్ల భర్తీకి ధరకాస్తుల ఆహ్వానం

ఇల్లందురూరల్,ప్రభాతవార్త:
పట్టణంలోని 24 ఏరియాలోని ముస్లీం మైనార్టీ పాఠశాలలో పలు తరగుతుల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు ముస్లీం అభ్యర్థుల నుంచి ధరకాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ తెలిపారు. 5 తరగతిలో 17, 6వ తరగతిలో 15, 7వ తరగతితో 19, 8వ తరగతితో 20 సీట్లు ఖాళీగా ఉన్నట్టు తెలిపారు. ఇక ఇంటర్ మొదటి సంవత్స రంలో'-05, రెండో సంవత్సరంలో 16 ఖాళీలు ఉన్నట్టు తెలిపారు. ఈ ఖాళీలు కేవలం ముస్లీం, క్రిస్టిషన్ విద్యార్థులకు మాత్రమే అన్నారు. పాఠశా లకు వచ్చి ధరకాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 91103.60408, 73311.70863, జూనియర్ లెక్చరర్ బి, ఆశోక్ 91549. 19354, పాఠశాల కోఆర్డినేటర్ గాంధీ 81067, 27820లను సంప్రదించాలన్నారు

### అగ్రీఫీల్డ్ ఎంప్లాయీస్ యూనియన్ నూతన కమిటీ

కల్లూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త ::
మండలంలోని ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ కంపెనీల ప్రైవేట్ ఫీల్డ్ ఎంప్లాయీస్ యూనియన్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వేమిరెడ్డి నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాయల సాయిబాబు, ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి భాస్కర్, కోశాధికారిగా గజ్జెల్లి పుల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా వై. కుటుంబరావు, ఇనుముల నరసింహారావు, పాశం నరసింహారావు, ఖమ్మం పాటి కృష్ణ, రాయల ప్రభాకర్, రేపాకుల సుధాకర్‌లను ఎన్నుకున్నారు.




## సింగరేణి, టీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో డ్రైవింగ్ శిక్షణ

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి, తెలంగాణ ఆర్టీసీ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు లైట్ మోటార్ డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఇల్లెందు ఏరియా జీఎం ఎం.షాలేమురాజు తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ కోల్ బెల్ట్ పరిసర ప్రాంతాల యువకులకు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ శిక్షణ తెలంగాణ ఇన్సిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్ ద్వారా సిరిసిల్లలో 90 రోజుల పాటు డీడీయుజీకేవై ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై, 20 నుంచి 30 ఏళ్ల మధ్య వయస్సు కలిగి ఉండి, ఎత్తు 160 సెంటీ మీటర్లు కలిగి ఉండాలన్నారు. దరఖాస్తు ఫారంతో పాటు విద్యార్హత, వయస్సు నిర్ధారణ, చిరునామా, లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ పత్రాలు జతపరచాలని తెలిపారు. ఎంపికైన వారికి హకీంపేట హైదరాబాద్‌లో 90 రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ కాలంలో హాస్టల్ వసతి ఉంటుందని వివరించారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



ఇల్లెందు, ప్రభాతవార్త :
ఎమ్మెల్సీ కవితపై చేసిన ఆరోపణలకు నిరసనగా కేంద్ర దిష్టిబొమ్మను టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఇల్లెందులో శనివారం దిష్టిబొమ్మను దహనం చేశారు. టీబీజీకేఎస్ ఇల్లెందు బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ ఎస్.రంగనాథ్ నాయకత్వంలో సింగరేణి కార్మికులు పాల్గొన్నారు. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేరున అక్రమంగా లిక్కర్ కేసులో ఇరికించడానికి, వారి ప్రతిష్టను దెబ్బ తీయడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, ఒక పథకం ప్రకారం గట్టిగా పనిచేసే నాయకులను దర్యాప్తు సంసత్థలను అడ్డం పెట్టుకొని ఇబ్బంది పెట్టాలని చూస్తుందని, తెలంగాణ పోరాటంలో బతుకమ్మ నెత్తిన పెట్టుకొని పోరాటంతో మహిళలను భాగస్వామ్యం చేసి ఉద్యమానికి బాసటగా నిలిచారని అన్నారు. అబద్దపు ప్రచారాలతో లబ్ది పొందాలనుకునే వారిని సహించేది లేదని అన్నారు. జేకే కాలనీ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, వెంకటేశ్వర్లు, సంజీవరావు, భోళా అశోక్, రవి, నగేష్, రాజు, సమ్మయ్య, పాలెపు సత్యనారాయణ, రామారావు, నాగేశ్వరరావు, శ్రీనివాస్, సత్యం, సంబు, ఆనంద్, రాజయ్య, శంకర, రాజేశ్వరరావు, లక్ష్మణ్, కలువల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో కూడిన పనులు చేయండి



టేకులపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:
టేకులపల్లి మండలంలో మొక్కల పెంపకం పనులను నాణ్యతతో నిర్వాహించాలని జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణ అధికారి విద్యాలత టేకులపల్లి సిబ్బందికి తెలిపారు. శనివారం టేకులపల్లి మండలంలోని పలు చోట్ల ఇంకుడు గుంట పనులను పరిశీలించారు. బృహాత్‌పల్లె పనులు, రోడ్డుకు ఇరువైపుల మొక్కలపెంపకం సక్రమంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో యంపీడీవో బాలరాజు, యంపీవో గణేష్‌గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి 1512 కొత్త పింఛన్లు మంజూరు

<u>అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:</u>
అశ్వారావుపేట మండలానికి కొత్తగా 1512 మందికి ఆసరా పింఛన్లు మంజూరి కాబడ్డాయి. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత లిస్టును ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, ఎంపిడిఓ విద్యాధర్‌రావులు పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ మేరకు 75వ భారత స్వాతంత్ర్య ద్విసప్తాహ వజ్రోత్సవాలను పురష్కరించుకొని వికలాంగులకు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు అర్హులైన వారికి ఆసరా పింఛన్లు ఇవ్వడం జరిగిందని ఎంపిపి పేర్కొన్నారు. తెరాస ప్రభుత్వం పేదలకు, రైతులకు ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. విద్యార్థులకు గురుకుల విద్య ద్వారా దాదాపు ఏడాదికి రూ.1లక్ష పైన ఖర్చు



చేస్తుందని అన్నారు. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు అందజేస్తున్నారని ఈక్రమంలో అర్హులైన ప్రజలు లబ్ధిపొందుతున్నారని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సిఎం పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. మండలానికి మొత్తం 1512 కొత్త పింఛన్లు మంజూరి కాగా అందులో అచ్యుతాపురంలో 48, అనంతారంలో 21, ఆసుపాకలో 78, అశ్వారావుపేటలో 470, బచ్చువారిగూడెంలో 20, దిబ్బగూడెంలో 38, గాండ్లగూడెంలో 15, గుమ్మడవల్లిలో 85, గుర్రాలచెరువులో 14, జమ్మిగూడెంలో 35, కన్నాయిగూడెంలో 24, కావిడగుండ్లలో 20, కేశప్పగూడెంలో 13, కొత్త మామిళ్ళవారిగూడెంలో 26, కోయరంగాపురంలో 16, మద్దికొండలో 13, మల్లాయిగూడెంలో 28, మొద్దులమాడలో 5, నందిపాడులో 46, నారంవారిగూడెంలో 80, నారంవారిగూడెం కాలనీలో 16, నారాయణపురంలో 66, ఊట్లపల్లిలో 33, పాత అల్లిగూడెంలో 3, పాతరెడ్డిగూడెంలో 6, పేరాయిగూడెంలో 117, రామన్నగూడెంలో 12, తిరుమలకుంటలో 92, వేదాంతపురంలో 15, వినాయకపురంలో 57 చొప్పున మంజూరి కాబడ్డాయని వివరించారు.

# పాఠశాలల అభివృద్ధి తల్లిదండ్రుల చేతుల్లోనే

<u>అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:</u>
శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో పాఠశాలల్లో విద్యాబోధన, సౌకార్యలు, ప్రభుత్వ పథకాలు తదితర అంశాలపై చర్చించారు. మండలంలోని నారాయణపురం ఉన్నత పాఠశాలలో ఎంఇఓ కృష్ణయ్య మాట్లాడుతూ సమాజ భాగస్వాయ్యం ఉంటేనే పాఠశాలలు అభివృద్ధి చెందుతాయన్నారు. నారాయణపురం పాఠశాలకు గ్రామస్థులు ఎంతగానో సహకరించారని ఇక ముందుకూడా అదే విధంగా సహకరించాలని అన్నారు. ప్రతీనెలా జరిగే సమావేశాలకు వచ్చి విద్యార్థుల హాజరు, మద్యాహ్నభోజన నిర్వహణ, మౌలిక అవసరాల కల్పన వంటి విషయాలను



చర్చించాలని, విద్యార్థుల ప్రగతిని తెలుసుకోవాలన్నారు. కార్యక్రమానికి హాజరైన జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ప్రభుత్వ బడుల్లో సమూల మార్పులు తెస్తుందని మన ఊరు మన బడి ద్వారా మరింత అభివృద్ధి పనులు నిర్వహిస్తుందని అన్నారు. అదే విధంగా మండలంలోని నారంవారిగూడెం పాఠశాలలో ప్రాథమికోన్నత పాఠశాలలో తల్లిదండ్రుల



సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 59మంది తల్లిదండ్రులు హాజరయ్యారు. ఇంచార్జి హెచ్ఎం సిహెచ్ అప్పారావు మాట్లాడుతూ దాతల సహకారంతో స్కూల్‌కి డ్రింకింగ్ వాటర్ మోటర్, జాతీయ నాయకుల విగ్రహాలు, రూ.50వేలతో స్కూల్ బ్యాగ్స్, నోట్ పుస్తకాలు, మైక్ సెట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మన ఊరు మన బడి పథకం ద్వారా పాఠశాల భవన నిర్మాణ మరమ్మత్తులకు ప్రత్యేక నిదులు మంజూరయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటి చైర్మన్ మానుగొండ రమేష్, ఉపాధ్యాయులు బి శ్రీనివాస్‌రెడ్డి, రామారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య

## నలుగురు నిందితులు అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

<u>ఖమ్మంక్రైం ఆగస్టు 27 ప్రభాతవార్త</u>
వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను అడ్డుతొలగించేందుకు పకడ్బందీ వ్యూహంతో ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన వైనం ఆలస్యంగా వెలుగుచూసింది. ఖమ్మంరూరల్ మండలం ఆరెంపులకు చెందిన సాయిచరణ్(28) కొణిజర్ల మండలానికి చెందిన యువతితో నాలుగేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. సాయిచరణ్ ఖమ్మం నగరంలోని చికెన్‌వ్యర్థాలను తరలించే వాహన డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఐతే అదే వాహనంలో సాయిచరణ్ సహాయకుడిగా మరో యువకుడు కరుణాకర్ పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో సాయిచరణ్, కరుణాకర్ మధ్య మంచి స్నేహం ఏర్పడి కరుణాకర్ తరచూ సాయిచరణ్ ఇంటికి వెళ్తుండేవాడు. ఇదిలా ఉండగా సాయిచరణ్ భార్యతో కరుణాకర్ పరిచయం ఏర్పడి అదికాస్తా వివాహేతర సంబంధంగా మారింది. కాగా ఈ విషయం సాయిచరణ్‌కు తెలిసి భార్యతో పలుమార్లు గొడవపడ్డాడు. ఐతే భర్తకు విషయం తెలిసిందని ఇంకా ఎవరికైనా తెలిస్తే పరువు పోతుందని, వారి సంబంధానికి అడ్డుగా ఉన్న సాయిచరణ్‌ను అంతమొందించేందుకు ప్రియుడితో కలిసి పక్కా ప్రణాళికను రూపొందించారు. దీనిలో భాగంగా ఆగస్టు 1న రాత్రి చికెన్ వ్యర్థాలను తీసుకువెళ్లేందుకు సిద్ధమైన వీరిద్దరూ మరో ఇద్దరు డ్రైవర్లతో కలిసి మద్యం సేవించారు. ఈ సమయంలోనే సాయిచరణ్ కరుణాకర్‌తో తన భార్యతో ఎందుకు చనువుగా ఉంటున్నావని నిలదీ యటంతో ఘర్షణ తలెత్తింది. మద్యం మత్తులో ఉనన కరుణాకర్ సాయిచరణ్‌ను బలంగా తోసివేయడంతో సాయి ట్రాలీ ఆటోకు గుద్దుకున్నాడు. ఆ తర్వాత పారతో సాయి చరణ్‌ను బలంగా మోదటంతో అక్కడికక్కడే చనిపోయాడు. హత్యపై ఎవరికీ అనుమానం రావొద్దని చికెన్ వ్యర్థాలు తరలించే వాహనంలో మృతదేహాన్ని మూటగట్టి వ్యర్థాలతో పాటు వాహనంలో పడేశారు. వ్యర్థాలతో పాటు మృతదేహాన్ని వేసుకొని ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం కుదప తీసుకెళ్లి అక్కడే ప్రైవేటు చేపల చెరువులో మృతదేహాన్ని బయటకు తేలకుండా బలమైన రాయికట్టి చెరువులో పడేశారు. కాగా నిందితులు ఏమీ తెలియనట్లు మామూలుగా వచ్చి సాయిని హత్యచేసిన విషయం అతని భార్య కుమారికి చెప్పాడు. ఆ తర్వాత ఇద్దరూ ఏమీ తెలియనట్లు ఉన్నారు. కాగా వారం రోజుల తర్వాత తన భర్త కనిపించటం లేదని భార్య నగరంలోని రెండో పట్టణ ఠాణాలో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు అందుకున్న సి.ఐ. శ్రీధర్ దర్యాప్తు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో పోలీసులు పట్టుకుంటారని భయపడి రక్షణ కోసం నగరంలోని ఓ వ్యక్తిని సంప్రదించగా అతను టూటౌన్ సి.ఐ. శ్రీధర్‌కు సమాచారం ఇచ్చాడు. సమాచారం అందుకున్న శ్రీధర్ వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. కాగా ఈ విచారణలో హత్యచేసింది తామేనని వీరు నలుగురు అసలు విషయాన్ని అంగీకరించారు. కాగా కరుణాకర్, సాయి భార్య కుమారితో పాటు హత్యకు సహకరించిన బొగ్గవరపు నరేష్, పాలెం గోపీలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇంకా దర్యాప్తు కొనసాగుతుందని సి.ఐ. శ్రీధర్ తెలిపారు.

## గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

<u>అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 27, ప్రభాతవార్త</u>
గణేష్ ఉత్స వాల సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసుకోవాలనుకునే భక్తులు ప్రభుత్వ నిబంధనలప్రకారం అన్ని అనుమతులు తీసుకోవాలని తహశీల్దార్ భద్రకాళి కోరారు. శనివారం ఉత్సవాల సందర్భంగా మండలంలోని భక్తులకు పలు సూచనలు చేశారు. మండపాలను ఏర్పాటు చేసుకునేవారు కమిటీలను ఏర్పాటు చేసుకుని పంచాయతీ, పోలీస్, విద్యుత్ శాఖల అనుమతులు తీసుకోవాలని, ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని, లౌడ్ స్పీకర్లు, డి.జే లకు అనుమతులు లేవని, మండపాల పరిసరాలలోని విద్యార్థులు, అనారోగ్యంతో ఉన్నవారికి ఇబ్బంది కలుగకుండా సౌండ్ బాక్సు లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో ఉత్స వాలను నిర్వహించుకోవాలని కోరారు.






## గండుగులపల్లిలో తల్లిదండ్రుల సమావేశం



<u>దమ్మపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త:</u>
మండల పరిధిలోని గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఎంఇఓ కీసరి లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా ఎంపిపి సోయం ప్రసాద్ హాజరయ్యారు. కాగా ఈ సమావేశంలో విద్యార్థుల ప్రగతి, పాఠశాలలో మౌలిక వసతుల గురించి చర్చించడం జరిగింది. అదే విధంగా ప్రభుత్వ విద్య బలోపేతానికి రాష్ట్ర ప్రబుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం విద్యార్థులకు ఎంపిపి చేతుల మీదుగా ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ డి జ్యోతి, సర్పంచ్ మడకం సూజత, గ్రామ పెద్దలు ఎర్ర వసంతరావు, తుమ్మల శేషుబాబు, జారె ఆదినారాయణ, కాసాని ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి

<u>అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త:</u>
సమాజ బాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యమౌతుందని సిఆర్‌పి ప్రభాకరాచార్యులు పేర్కొన్నారు. శనివారం అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలలో పాఠశాలలో నిర్వహించే విధి విధానాల



గురించి ఉపాధ్యాయులు చర్చించడం జరిగింది. స్థానిక బిసి కాలనీ, నెహ్రూనగర్ పాఠశాలల్లో జరిగిన సమావేశాల్లో పాల్గొన్న సిఆర్‌పి ప్రభాకరాచార్యులు మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతో పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయని, తల్లిదండ్రులతో పాటు గ్రామస్థులు కూడా ఈ సమావేశంలో పాల్గొని చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతీనెల జరిగే ఈ సమావేశాలకు వచ్చి విద్యార్థుల హాజరు, మద్యాహ్నబోజన నిర్వహణ, పాఠశాల మౌలిక వసతుల గురించి చర్చించాలని, ప్రతీ ఒక్క విద్యార్థి ప్రగతి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు బేబి పద్మ, ఎస్ఎంసి చైర్మన్‌లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో పేటమాలపల్లి పాఠశాల

<u>అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త:</u>



మండల పరిధిలోని అశ్వారావుపేట మేజర్ పంచాయతీ పరిధిలోని పేటమాలపల్లి ఎంపిపిఎస్ పాఠశాల సమస్యల వలయంలో కొట్టిమిట్టాడుతుంది. పాఠశాల భవనం స్లాబు పెచ్చులు ఊడి నిత్యం పిల్లలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. అంతే కాకుండా పాఠశాల ఆవరణలో గల భారీ వృక్షాలు బాగా పెరిగిపోయి ఉండటంతో ఆ కొమ్మలు విరిగి కింద పడటంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా చర్యలు చేపట్టడంలేదని చెబుతున్నారు. దీంతో విద్యార్థులు నిత్యం సమస్యలతో సతమత మవుతూ, బయభ్రాంతులకు గురౌతూ పాఠశాలకు హాజరు కావల్సి వస్తుంది. ఇదిలా ఉండగా శనివారం ప్రధానోపాధ్యాయులు కృష్ణవేణి, ఎస్ఎంసి చైర్మన్ మందపాటి జగదీష్, ఉపాధ్యాయుడు హరి ఆధ్వర్యంలో జరిగిన పేరెంట్స్ మీటింగ్‌లో పాఠశాలలో నెలకొన్న సమస్యలను సత్వరం పరిష్కరించాలని ముక్తకంఠంతో తల్లిదండ్రులు వేడుకున్నారు.

# రైతులు పంటల నమోదు ప్రక్రియలో అధికారులకు సహకరించండి

## ఎడిఎ బాబూరావు

కారేపల్లి, ఆగష్టు 27,ప్రభాతవార్త



ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగుచేస్తున్న రైతులు తమ పంటల నమోదు ప్రక్రియకు సంబంధించి వ్యవసాయ సిబ్బందికి సహకరించాలని ఎడిఎ ఇ బాబూరావు,మండల వ్యవసాయాదికారి కె ఉమామహేశ్వరరెడ్డి అన్నారు సింగరేణి మండలంలో కోమట్లగూడెం, అప్పాయిగూడెం, ఉసిరికాయలపల్లి, గేటుకారేపల్లి, విశ్వనాధపల్లి,బాగ్యనగర్‌తండాలలో శనివారం క్షేత్రస్థాయిలో అధికారులు పంటల నమోదు ప్రక్రియను పరిశీలించారు 2022-23 పంటల సర్వేను సర్వే నెంబర్ల వారీగా ఆన్‌లైన్‌లో నమోదు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో మండలంలో వరి 3926 ఎకరాలు, మొక్కజొన్న 608 ఎకరాలు, పత్తి 1417 ఎకరాలు, పెసర 20 ఎకరాలు, కంది 196 ఎకరాలు, మిర్చి 1800 ఎకరాల్లో సాగుచేసినట్టు ఆన్‌లైన్‌లో నమోదుచేసినట్లు చెప్పారు ప్రదానంగా రైతులు ఎన్ని ఎకరాల్లో పంటలు సాగుచేసారు, ఏఏ పంటలు ఏ సర్వేనెంబర్‌లో ఎంత విస్తీర్ణంలో సాగు చేసారనే అంశాలను పరిశీలిస్తామన్నారు ఈనెల 31 వరకు పంటల నమోదు ప్రక్రియకు చివరి తేది అన్నారు. పంటలు నమోదు చేయకుంటే ప్రభుత్వం ఏర్పాటుచేసే దాన ్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించటానికి నిరాకరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాదికారులు ఎస్‌కె షహీనాబేగం, డి దివ్యతేజ,పి ప్రకాశం,పి ప్రమీల, బి నరేష్ పాల్గొన్నారు




## ఆహార ఉత్పత్తులపై జిఎస్‌టిని రద్దు చేయాలి

### -29న ఛలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి




కారేపల్లి, ఆగష్టు 27,ప్రభాతవార్త

కేంద్రం ఆహార ఉత్పత్తులపై జిఎస్‌టిని విధించి సామాన్య మానవుడికి ఆర్థికంగా పెనుబారంగా మారిందని, తక్షణమే జిఎస్‌టిని రద్దుచేయాలని ప్రజాపంథా ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఆవుల అశోక్ అన్నారు. కారేపల్లిలో శనివారం కారేపల్లి, కామేపల్లి సంయుక్త మండలాల సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత వంద రోజుల్లో ధరలు తగ్గిస్తామని వందల రేట్లలో దరలను, పన్నులను పెంచారన్నారు పెట్రో, డిజిల్ , వంట గ్యాస్ ధరలను విపరీతంగా పెంచటంతో సామాన్యుడికి పెనుభారంగా మారిందన్నారు చివరకు పాఠశాలలో విద్యార్థులు విద్యకు వాడే పెన్సిళ్ళు, మ్యాప్‌లు, గ్లోబులపైనా జిఎస్‌టిని విధించారన్నారు కేంద్ర రాష్ట్ర ప్రబుత్వాలు పెంచిన పన్నులు, జిఎస్‌టికి వ్యతిరేకంగా ఈనెల 29న ఛలో కలెక్టరేట్‌కు బారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, నాయకులు లక్ష్మీనారాయణ, లక్ష్మీ, బాస్కర్, లకపతి, వేములపల్లి వీరన్న, బోగి భద్రయ్య, బాలు, చల్లా రాజు, ఎస్‌వి రాకేష్, దాసు పాల్గొన్నారు.

## జీవో 317లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

కారేపల్లి, ఆగష్టు 27,ప్రభాతవార్త



జీవో 317లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రదానకార్యదర్శి విజయ్ అన్నారు సింగరేణి మండలంలోని వివిధ పాఠశాలల్లో శనివారం టిపిటిఎఫ్ ఉపాధ్యాయ బృందం సంఘ సభ్యత్వ నమోదు సమస్యల సేకరణపై విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం లేదని, 7 సంవత్సరాల నుండి ప్రమోషన్లు, బదిలీలు చేపట్టడం లేదన్నారు అదేవిధంగా పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని, విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేసారు అదేవిధంగా కెజిబివి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని ఆశ్రమ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించాలన్నారు ఈ కార ్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు పద్మ,శ్యాంసుందర్, సంధ్యారాణ, మండల అధ్యక్ష ప్రధాన కార ్యదర్శులు హరీష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## శివపార్వతికి సిపిఐ నివాళులు



వైరా,ఆగస్ట్27,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి(ఏజి) నివాసి ముగ్గు ప్రభాకర్ భార్య ముగ్గు శివపార్వతి(45) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు ముగ్గు సందీప్ సిపిఐ పార్టీ పిఎస్-2 శాఖా సభ్యునిగా పనిచేస్తున్నారు. శనివారం బ్రాహ్మణపల్లిలోని వారి స్వగృహం నందు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గు శివపార్వతికి సిపిఐ వైరా నియోజకవర్గ ఇంచార్జి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, వైరా పట్టణ రూరల్ కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, బోడపట్ల రవీందర్, పారుపల్లి కృష్ణారావు, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్‌రావు, వేల్పుల మైకేల్, ఒర్సు సీతారాములు, బానోతు చంద్రావతి, బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, ముళ్ళపాటి సీతారాములు, షేక్ పాషా తదితరులు నివాళులు అర్పించారు.

## తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం



వైరారూరల్,ఆగస్ట్27,ప్రభాతవార్త:

గన్నవరం జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించామని ప్రధానోపాధ్యాయులు కె.సైదయ్య తెలిపారు. ప్రగతి పాఠశాల అభివృద్ధి, హాజరు పెరుగుదల, మధ్యాహ్న భోజన అమలు తదితర విషయాలపై తల్లిదండ్రులకు తెలియజేశారు. తల్లిదండ్రుల అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. పాఠశాలకు సంబంధించిన మరమ్మత్తులను చేయుటకు గ్రామపంచాయతీ వారు సమ్మతించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపిటిసి సౌజన్య, సెక్రటరీ నాగశ్రీ, ఉప సర్పంచ్ సుధాకర్, అంగన్‌వాడీ ప్రతినిధి నరసమ్మ, ఆరోగ్యశాఖ ప్రతినిధి విజయనిర్మల, డ్వాక్రా గ్రూపుల ప్రతినిధి కృష్ణమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ల్యాప్‌టాప్ వితరణ

వైరా,ఆగస్ట్27,ప్రభాతవార్త:




గ్రేట్ విజన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో మెడిసిన్ చదవుతున్న విద్యార్థి ఆదూరి అనిల్‌కుమార్‌కు ల్యాప్‌టాప్ అందించారు. పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్స్ విద్యాట్రస్ట్ ద్వారా ఎంతోమంది నిరుపేద విద్యార్థులను ఆదుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జెడ్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, ట్రెజరర్ గంగవరపు కిషన్, సూతకాని శ్రీకాంత్, చెరుకూరి శ్రీనివాసరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కృష్ణార్జున్‌రావుకు పరామర్శ

వైరా,ఆగస్ట్27,ప్రభాతవార్త:



వైరా ఓ పత్రికా విలేకరి పులి కృష్ణార్జున్‌రావు వైరల్ జ్వరంతో సాకేత్ హాస్పి టల్‌లో చికిత్స పొందు తున్న విషయం తెలుసుకున్న మాజీ శాసనసభునయలు మదన్‌లాల్, ప్రజాపక్షం ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఏనుగు వెంకటేశ్వరరావు, టికె.ప్రసన్న హాస్పిటల్‌కి వెళ్లి కృష్ణార్జున్‌రావు పరామర్శించారు. డాక్టర్ సతీష్‌కుమార్‌తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని మదన్‌లాల్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తా వెంకటేశ్వరరావు, భూమాత కృష్ణమూర్తి, చిలకా కోటయ్యా, నల్లబోలు వెంకటరెడ్డి, ముదిగొండ పుల్లయ్యా, నల్లబోలు వెంకటరెడినడ, ఆదూరి ప్రేమ్‌కుమార్, కారుకొండ బోస్, మూల దుర్గాప్రసాద్, తోటకూర వీరబాబు, విలాసాగరం నరేష్, పసుపులేటి సురేష్, కొమ్ము సైదులు, విలాసాగరం చంద్రం, చారి, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## శివపార్వతికి నివాళులు అర్పించిన మదన్‌లాల్

**వైరా,ఆగస్ట్27,ప్రభాతవార్త:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు బ్రాహ్మణపల్లి ముగ్గు ప్రభాకర్ భార్య ముగ్గు శివపార్వతి(45) అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ బ్రాహ్మణపల్లికి వెళ్లి ముగ్గు శివపార్వతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం శివపార్వతి భర్త ముగ్గు ప్రభాకర్‌ను మదన్‌లాల్ పరామర్శించి ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో చిలకా కోటయ్యా, ఏనుగు హనుమంతరావు, మూలా దుర్గాప్రసాద్, యండ్రాతి గోపాలరావు, కొత్తా వెంకటేశ్వరరావు, నల్లబోలు వెంకటరెడ్డి, కారుకొండ బోస్, ముదిగొండ పుల్లయ్యా, వల్లెపు రాము, పవన్, దినేస్, విలాసాగరం నరేష్ ు పాల్గొన్నారు.

## శ్రీశైలం ఆశయాలను ప్రతి కార్యకర్త అనుసరించాలి




కారేపల్లి, ఆగష్టు 27,ప్రభాతవార్త

ప్రజా ఉద్యమాలలో మమేకమై మృతి చెందిన పి శ్రీశైలం ఆశయాలను ప్రతి కార్యకర్త ఆచరించాలని ఎన్డీ మండల కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు సింగరేణి మండలం పేరుపల్లిలో శనివారం శ్రీశైలం ప్రధమ వర్ధంతి సభలో మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం ప్రతిఘటన పోరాటాల ద్వారానే సమసమాజ స్తాపన జరుగుతుందని నమ్మిన శ్రీశైలం వాటి కోసం పోరాడాడన్నారు భూస్వామ్యులు పటేల్ పట్వారీ వ్యవస్త, వెట్టి చాకిరి నిర్మూలనకు ఉద్యమాలు చేసి ఎన్నో విజయాలు సాధించారన్నారు ఈ కార్యక్రమంలోనాయకులు కంచర్ల శ్రీనివాసరెడ్డి, జానకి, గురవ య్యా, బైరుమళ్ల లక్ష్మయ్యా,నాగేశ్వరరావు,సంపత , సుగుణ, కోటక్క పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బియ్యం వితరణ

కారేపల్లి, ఆగష్టు 27,ప్రభాతవార్త



సింగరేణి మండలం తులస్యా తండా , బీక్యాతండాలకు చెందిన లాకావత్ మంగి ణీ, వాంకుడోతు కొమలి కుటుంబాలకు శనివారం తెరాసనేతలు బియ్యాన్ని వితరణగా అందజేసారు. మండల తెరాస ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, నాయకులు చెవుల చందు సహకారంతో బియ్యాన్ని పంపిణీ చేసారు ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు అప్పాయిగూడెం ఉపసర్పంచ్ రాజష్ , వాంకుడోతు సుక్యానాయక్, కరణ్‌సింగ్, నంద్యా ,చెవుల చందు, భూకా్య శంకర్, కస్నా, కోట, లక్ష్మణ్, రాంకీ, విజయ్, వినయ్,ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎన్నికల వాతావరణాన్ని తలపిస్తున్న ఎమ్మెల్యే సండ్ర పర్యటన

**-కెసిఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజల్లోకి వెళుతున్న సండ్ర-మండలంలో తెరాస ఎంత పటిష్టమో రెట్టింపు స్థాయిలో గ్రూపులు**





*తల్లాడ, ఆగస్టు 27, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ,సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులతో పాటు నూతన ఆసరా పెన్షన్ల మంజూరి కార్డులు నేరుగా లబ్ధిదారుల గృహాలకు వెళ్లి పంపిణీ చేసే ప్రక్రియ ఎన్నికల వాతావరణాన్ని సృష్టించింది. అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది గడువు ఉన్నా చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం పది గ్రామాలలో చేపట్టిన తీరు చూస్తే త్వరలోనే ఎన్నికలు జరగనున్నాయని సందేహం కలుగుతుంది. సాధారణంగా మొన్నటివరకు ఎంఎల్‌ఏ రెండు మూడు గ్రామాలలో కార్యక్రమాలు చేపట్టేవారు దీనికి భిన్నంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలే గీటురాయిగా అమలు చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, తాత్కాలిక ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని చిన్నా బిన ్నం చేయడం కోసం కుట్రలు జరుగుతున్నాయని వాటిని సంఘటితంగా ఎదుర్కోవాల్సిన పరిస్తితి ఉందని సభల్లో వ్యాఖ్యానిస్తూ బిజెపిపాలిత రాష్ట్రాలలో ఎక్కడా అమలుచేయని పథకాలను కెసిఆర్ తెలంగాణలో శ్రీకారం చుట్టారని ఆశీర్వదించాలని గ్రామాలలో ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు సండ్ర సత్తుపల్లి నియోజకవర్గం నుండి మూడు సార్లు టిడిపి నుండి విజయం సాధించగా 3వ సారి దేశం కండువా కప్పుకోకుండా గులాభి తీర్థం పుచ్చుకున్నారు. మండలంలో కాంగ్రెస్, సిపిఎంతోపాటు తెరాసలు ఉండగా తెరాస ఎంత పటిష్టంగా ఉందో గ్రూపులు కూడా అదే స్తాయిలో ఉండటంతో ఎంఎల్‌ఏ సండ్రకు భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితీ లేకపోలేదు, మండలంలో పొంగులేటి, తుమ్మల, సండ్ర గ్రూపులు ఉండగా అప్పుడప్పుడు మూడో సారి ఎంఎల్‌ఏ విజయంలో కీలకంగా పనిచేసిన నాయకులు 4వ గ్రూపుగా తయారవుతున్నారు. కొన్ని సందర్భాలలో తనకు గుర్తింపు ఇవ్వడం లేదని నాయకులు పార్టీ ప్రతిష్ట కన్నా వ్యక్తిగత స్వార్ధానికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పరిస్థితి ఏర్పడిందని నాయకులు వాపోతున్నారు. మండలంలోని కొందరు నాయకులు పైకి ఎంఎల్‌ఏ పర్యటనలో కలిసి తిరుగుతున్నా లోపల మాత్రం ఒకే వరలో రెండు కత్తులు ఇమడవనే పరిస్తితి దాపురించింది. ఇటీవల మండలంలోని కొందరు నాయకులు పార్టీ కోసం పనిచేసినా గుర్తింపు ఉండటం లేదని, ప్రత్యర్ధి వర్గంతో కలసి పనిచేస్తే తమ సత్తా ఏంటో నిరూపించుకోవాలని సిద్ధం అవుతున్నట్లు కూడా మండలంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఎంఎల్‌ఏ ముఖంలో కూడా ఇటీవల కాలంలో చిరునవ్వు కనిపించకపోవడంతో ఆరోపణలకు బలాన్ని చేకూర్చినట్లు అవుతుంది. ఏది ఏమైనా నియోజకవర్గంలోని తల్లాడ మండలం రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైన మండలంగా గుర్తింపు ఉన్న విషయం ఎంఎల్‌ఏతోపాటు పాఠకులకు కూడా విదితమే. భవిష్యత్‌లో ఈ పరిణామాలు ఎటు దారి తీస్తాయో వేచి చూడాలి ్స ఉండగా ఎంఎల్‌ఏ సండ్ర మాత్రం మండలాన్ని 3 విభాగాలుగా చేసి మందీమార్బలంతో ప్రజల వద్దకు వెళ్లే కార్యక్రమం ద్వారా ఎంత వరకు సఫలీకృతులౌతారో వేచిచూడాల్సి ఉంది.

# ప్రజా సంగ్రామ ముగింపు యాత్రకు బయల్దేరిన కార్యకర్తలు



*కల్లూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త*

బీజేపీ తెలంగాణ అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ మూడవ ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు సభకు ముగింపు ముఖ్య అతిధిగి విచ్చేస్తున్న బీజేపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా బహిరంగ సభకు రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ నాయకత్వంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ పిలుపు మేరకు సత్తుపల్లి నియోజకవర్గ ఇంఛార్జి నంబూరి రామలింగేశ్వరరావు పర్యవేక్షణలో, కల్లూరు మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ ఆధ్వర్యంలో హన్మకొండ ఆర్ట్స్ కాలేజిలో జరిగే బహిరంగ సభకు మూడు బస్సులలో తరలివెళుతున్న నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఈవూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నున్నా మిశ్రా, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చెన్ను వెంకటేశ్వరరావు, వేల్పుల యశోదరావు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మాదుగుల చిన్న కృష్ణ, నియోజకవర్గం సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి అమ్మనమంచి కృష్ణమోహన్, కల్లూరు మండల ఉపాధ్యక్షులు చెన్ను వెంకటేశ్వరరావు, వేల్పుల యశోదరావు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మాదుగుల చిన్న కృష్ణ, నియోజకవర్గ సోషల్ మీడియా కోకన్వీనర్ రెడ్డి వినయ్, మండల ప్రధాన కార్యదర్శి గుండపునేని అనిల్, మండల కార్యదర్శులు పుచ్చకాయల నాగేశ్వరావు, వడ్లమూడి శ్రీను, బార్ అధ్యక్షులు కామిశెట్టి రంగారావు, యలమందల పుల్లారావు, రెడ్డిబాబు, సుంకర ఉపేంద్ర, రెడ్డి లక్ష్మీనారాయణ, వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో రక్తదాన శిబిరం విజయవంతం



*సత్తుపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త:*

రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఈసీ సజ్జనార్ ఆదేశానుసారం సత్తుపల్లి ఆర్టీసీ డిపో ఆవరణలో డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి ఆర్టీసీలో పని చేస్తున్న 49 మంది హాజరై రక్త దానం చేశారు. రక్తదాన శిబిరాన్ని డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి ప్రారంభించి ఆమె కూడా తన కూడా రక్తదానం చేశారు. ఈ శిబిరానికి డాక్టర్లు సీహెచ్. వెంకటేశ్వర్లు, డా. కిరణ్, శిరీష, సూర్య, సాంబ, అప్పిరెడ్డి, నర్సింహారావు లు తదితర వైద్యులు హాజరైనారు. ఈ శిబిరానికి హాజరైన ఆర్టీసీ ఉద్యోగుల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ పి.విజశ్రీ, ఆఫీస్ సూపరింటెండెంట్ జయరాజు, బాబురావు, ఎంఎఫ్ వెంకట నారాయణ, వెల్ఫేర్ కమిటి మెంబర్ కిరణ్ బాబు, స్టేషన్ మేనేజర్ గడ్డం శ్రీనివాసరావు, పి. సుబ్బారావు పాల్గొన్నారు.

## 4వేల మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ : సండ్ర



*తల్లాడ, ఆగస్టు 27, ప్రభాతవార్త*

్ల నియోజకవర్గంలో స్వయంగా తయారుచేసిన 4వేల మట్టి వినాయక విగ్రహాలను సోమవారం పంపిణీ చేస్తున్నట్లు ఎంఎల్‌ఏ సండ్ర వెంకట వీరయ్య వెల్లడించారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజాహితం కోరే ప్రతి ఒక్కరు మట్టి వినాయకుని విగ్రహాలనే పూజించటం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడినవారు అవుతారన్నారు తాము తయారు చేసిన విగ్రహాల్లో మొక్కలు మొలకెత్తుతాయని వాటిని ఇళల్లోనే నిమజ్జనం చేసే ్త సత్ఫలితాలు వస్తాయన్నారు. సోమవారం ఉదయం 9 గంటలకు తల్లాడలో, 10 గంటలకు కల్లూరులో, 12గంటలకు పెనుబల్లిలో, 3 గంటలకు సత్తుపల్లిలో, 4 గంటలకు వేంసూరులో అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేస్తామని. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దిరిశాల ప్రమీల, రెడ్డం వీరమోహనరెడ్డి, డి వెంకట్‌లాల్, సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల రాస్తారోకో

*కల్లూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త ::*

మండల పరిధిలోని ఆర్డిఓ కార్యాలయం వద్ద రాష్ట్రీయ రహదారిపై కల్లూరు, పెనుబల్లి, వేంసూరు మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వంటను వడ్డిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆర్డిఓ సూర్యనా రాయణ డీఈఓతో మాట్లాడి సెప్టెంబర్ 5వ తేదీలోపు బిల్లులు, వేతనాలు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్ర మంలో శ్రామిక మహిళ రాష్ట్ర నాయకులు సీహెచ్. సీతామహాలక్ష్మి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, భోజన వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు పాగా సత్యవతి, కార్యదర్శి జ్యోతి, వేంసూరు మండల అధ్యక్షు రాలు మిట్టపల్లి సత్యవతి, కార్యదర్శి బింగి వెం కటేశ్వరరావు, జ్యోతి, పిల్లి భిక్షాలు, రాజమ్మ, ఎంకమ్మ, హరీష్, వెంకటేశ్వరరరావు పాల్గొన్నారు.




## మోడల్ స్కూల్లో డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

*పెనుబల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త ::*



మండల పరిధిలోని టేకులపల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు శనివారం స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నీతి అయోగ్‌లో భాగంగా అటల్ టింకర్ ల్యాబ్ ద్వారా జరిగిన ఈ కార్యక్రమంలో పథకం ప్రతినిధి పగిడిపల్లి రాజారావు వైస్ స్కిల్స్‌పై విద్యార్థులకు శిక్షణ నిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు గుడ్డ సంచులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కడవెండి వేణుగోపాల్, ప్రిన్సిపాల్ కాసగాని నాగరాజు, మల్లేల దుర్గా భవాని తదితరులు పాల్గొన్నారు.

## బాలికల జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు



*కల్లూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త*

కల్లూరు తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సత్తుపల్లి జడ్జి సీహెచ్.



శ్రావణ స్వాతి, మహిళలు ముఖ్యంగా ధైర్యసాహసాలతో ముందుండాలని, మీపై యాసిడ్ దాడులు జరిగితే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత న్యాయ సహాయ కేంద్రం నుండి రూ. 3.50 లక్షలు ముఖంపై ప్లాస్టిక్ సర్జరీ, ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు లక్కినేని రఘు, సీనియర్ న్యాయవాది పెద్దబోయిన రామనర్సయ్య, సత్తుపల్లి సీనియర్ అడ్వకేట్ సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

*సత్తుపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త:*

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌవర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అసత్య నిందారోపణలు చేయడాన్ని ఖండిస్తూ సత్తుపల్లి జేవీఆర్ ఓసీ నందు టీబీజీకెఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ సూచన మేరకు జేవీఆర్ ఓసీ ఫిట్ సెక్రటరీ జె. శ్రీరాంమ్మూర్తి ఆధ్వర్యంలో ఓసీ మెయిన్ గేట్ వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను శనివారం దగ్ధం చేయడం జరిగింది. గౌవర అధ్యక్షురాలు కవితపై నిరాధారమైనటువంటి నిందారోపణలు చేస్తే కార్మిక లోకం మరియు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం తీవ్రంగా ప్రతి ఘటించడం జరుగుతుందని ఆ సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీఎం చర్చల ప్రతినిధి చెన్నకేశ్వరరావు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు ఉపేంద్రాచారి, కోనా వెంకటేశ్వర్లు, చీఫ్ ఆర్డర్ సెక్రటరీ క్రాంతి, బానోత్ శ్రీనివాసరావు, యూసఫ్, మున్వర్‌ఖాన్, నరేందర్ కోటి, కిరణ్ సర్వర్, నర్సింహారావు, లింగమూర్తి, మజీద్, జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను హరితవనాలుగా అభివృద్ధిచేయాలి

**-హర్టికల్చర్ జిల్లా అధికారి అనసూయ**

*నేలకొండపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:*

గ్రామాలను హరితవనాలుగా అభివృద్ధి చేయాలని హర్టికల్చర్ జిల్లా అధికారి అనసూయ వెల్లడించారు. శనివారం భైరవునిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణ నందు పిఎమ్మార్ ట్రస్టు చైర్మన్ పెందుర్తి రవి ఆధ్వర్యంలో పచ్చదనం, పరిశుభ్రత, పెందుర్తి మధుసూదనరావు స్మారక అవార్డు ప్రధానోత్స వం సభ జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిథి అనసూయ మాట్లాడుతూ పిఎమ్మార్ ట్రస్టు



చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకుని పని చేయాలని ఆమె కోరారు. పచ్చదనం అవార్డులో భాగ ంగా గ్రామానికి చెందిన పది కుటుంబాలను గుర్తించి ఒక్కో కుటుంబానికి రూ.2,500లుతో పాటు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, పెందుర్తి మధుసూదనరావు సతీమణి సుగుణ, పిఎమ్మార్ ట్రస్టు కోశాధికారి విజయ్‌కుమార్, ప్రముఖులు వెల్లంపలి ్ల నరేంద్రస్వరూప్, వందేమాతరం మాధవరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపూడి రామారావు, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు యలమద్ది లెనిన్, ఎఫ్‌పిసి కామధేను ఫార్మర్స్ ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు నెల్లూరి వీరబాబు, ప్రతినిధులు పొన్నగాని శ్రీనివాసరావు, వెల్లంపలి ్ల శ్రీనివాసరావు, రాయల రమేష్ పాల్గొన్నారు.

# శ్రీశైలం ఆశయ సాధనకు కృషి చేయాలి

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :*

న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా శ్రీశైలం ప్రథమ వర్ధంతి సభను మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ....భూపోరాట యోదుడు ప్రతిఘ టన పోరాట నాయకుడు పొట్లపల్లి శ్రీశైలం అని అన్నారు. ఆయన పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించడంలో అహర్నిశలు కృషి చేయడంతో పాటు భూమి కోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం ఆయన విరుచుటపోరాటం చేశాడన్నారు. దోపీడీ, దౌర్జన్యానికి వ్యతిరేకంగా ప్రతిఘటనా పోరాట



మార్గంలో ప్రజలను చైతన్యవంతం చేసి తిరుగుబాటు చేశాడని పోడు భూముల పట్టాలకై రైతాంగ ఉద్యమాలు చేసి భూముల జోలికి వస్తే సహించేది లేదని, శ్రీశైలం జిల్లాలో అనేక ప్రజా సమస్యలు పరిష్కరించారన్నారు. పేద ప్రజల కోసం అనేకనిర్బంధాలను, దాడులను ఎదుర్కొని జైలు జీవితం గడిపారన్నారు. ఈ సందర్భంగా జరిగిన పోరాటంలో వేల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టారని అమరవీరుల పేర్లతోటిగ్రామాలను నిర్మాణం చేశాడన్నారు. అమరవీరుని ఆశయాలు ముందుకు తీసుకుపోవటంలో న్యూడెమోక్రసీ పార్టీ కార్యకర్తలు కంకణ బద్దులై పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి, గ్రామ కార్యదర్శి ఆడెపు నాగేష్, వార్డు మెంబర్ నందిపాటి గురవయ్య, సినీ డైరెక్టర్ కృష్ణమోహన్, నందిపాటిఉప్పయా, దారమల్ల శంకర్, గొర్రెపాటి వెంకన్న, జక్కయ్య, ప్రసాద్, బుర్రవెంకన్న, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

*ముదిగొండ,ఆగస్టు 27, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో 15కుంటల ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెదిన పరిటాల రవి అనే వ్యక్తికి అదికారులు రిజిస్ట్రేషన్ చేశారని, అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ సమగ్ర విచారణకు తహాశీల్దార్‌ను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మెరకు శనివారం రోజున రెవిన్యూ సిబ్బంది సర్వే నెంబర్ 393లో గల ప్రభుత్వ భూమి పరిశీలించగా 15గుంటల భూమిని పరిటాల రవి అనే వ్యక్తి ఆక్రమించుకున్నట్లుగా అంగీకరించినట్లు రెవిన్యూ ఇన్సిపెక్టర్ తెలిపారు. ఇట్టి ప్రభుత్వం భూమిని తహాశీల్దార్ ఆదేశాల మేరకు చుట్టూ హద్దులు పెట్టామని తెలిపారు. కానీ అదే



గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు మాత్రం ప్రభుత్వ భూమి అని తెలిసి కూడా రిజిస్ట్రేషన్ ఏలాచేస్తారని ప్రశ్నించగా, రెవిన్యూ అధికారులు మాత్రం ఈ సర్వే నెంబర్‌పై ఎటువంటి రిజిస్ట్రేషన్ లేదని చెప్తున్నారు. అర్థం కాని విషయం ఏమిటంటే పరిటాల రవి అనే వ్యక్తి 15కుంటలు ప్రభుత్వ భూమిని ఆక్రమించి రిజిస్ట్రేషన్ లేకఉండా ఖమ్మానికి చెందిన వ్యక్తికి ఏలా విక్రయిస్తారని అధికారులను



ప్రశ్నించగా...? అధికారులు మాత్రం రిజిస్ట్రేషన్‌కి సంబందించి ఎటువంటి సమాచారం నా దగ్గర లేదంటూ ప్రభుత్వ భూమికొన్న వ్యక్తికి నోటీసులు ఇచ్చామని విచారించి పూర్తి సమాచారం త్వరలోనే తెలుపుతామని రెవిన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూలక్ష్మీపురం సర్పంచ్ వకదాని కన్నయ్య, ఎంపీటీసీ మాధవి, వార్డు నెంబర్స్ పాల్గొన్నారు.

# రైతుల పంట రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలి

తిరుమలాయపాలెం ఆగస్టు 27 ప్రభాతవార్త

తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రైతుల పట్ల మొండివైఖరి విడనాడి రైతుల పంటరుణాలను వెంటనే మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులు తీసుకున్న పంట రుణాలను వెంటనే మాఫీ చేసి కొత్తరుణాలు ఇవ్వాలని ఆయన అన్నారు. రుణమాఫీ చేయటం వల్ల బ్యాంక్ అధికారులు రైతులను వడ్డీల మీద వడ్డీలు వేసి అప్పులపాలు చేస్తున్నారని అన్నారు. బ్యాంకు వారు రైతులకు రుణాలు ఇవ్వక బయట ప్రైవేటు అప్పులు తీసుకొని అప్పులపాలవుతున్నారని, తీసుకున్న అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. రైతులకు వ్యవసాయ పరికరాలు అందించటంలో ప్రభుత్వం విఫలం అయిందని, రైతుకు వ్యవసాయ యంత్రాలు సబ్సిడీపై ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, రైతు దగ్గర నుంచి సరుకు అమ్ముకున్న తర్వాత దళారులకు గిట్టుబాటుధర వస్తుంది తప్పా నిజమైన రైతుకి మద్ధతు ధర రావట్లేదని, ఇప్పటికైనా రైతులను ఆదుకోవాలని అట్లాగే పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, వేగనాటి వెంకట్రావు, దొండేటి నిర్మల్‌రావు, మద్దినేని శ్రీనివాస్, ఇప్పల నవీన్‌కుమార్‌స్వామి వెంకటేశ్, రేపాకుల వెంకన్న, సుధాకర్‌రావు గోపోజు రవి, కోడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాతానిగూడెంలో రోగులకు వైద్య పరీక్షలు

**కామేపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:** సాతానిగూడెం గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య పరమైన సలహాలు, సూచనలు చేసి చైతన్య పరిచారు. జ్వరాల బారిన పడిన వారి నుండి రక్తనమూనాలను సేకరించారు. ప్రధానంగా బిపి, షుగర్‌తో బాధపడుతున్న వారికి పరీక్షలు చేసి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఆరోగ్యరక్షపై జాగ్రత్తలు వివరించి అవగాహన కల్పించారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు ముఖ్యంగా రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## సంక్షేమ గురుకుల హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి

*తిరుమలాయపాలెం,ఆగస్టు 27, ప్రభాతవార్త :*



మండల .లోని గిరిజన సంక్షేమ గురుకుల సమస్యలు పరిష్కరించాలి. ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు జి మోహన్, మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ సంద ర్శిం చారు. పేద విద్యార్థులు చదు వు కుంటున్న విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పనలో ప్రభుత్వం విఫలమైందని వారన్నారు. గిరిజన గురుకుల పాఠశాలలో చదువుతున్నవి ద్యార్థులకు బోజనం మెనూ ప్రకారం పెట్టట్లేదని విద్యార్థులు తింటున్న భోజనాలలో నాణ్యతను లేకుండా పెడుతున్న కూడా పట్టించుకోకుండా జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. గురుకులంలో 400లు పైగా విద్యార్థులు చదువుకుంటున్నా, సరిగా బాత్రూమ్స్ లేవు, డ్రైనేజీ సమస్య ఉంది. డైనింగ్ హాల్ కుక్కలకు నివాసంగా మారిందన్నారు. కనీసం ప్రహారీ గొడ లేదు. విషపురుగులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వెంటనే కలెక్టర్ గురుకుల పాఠశాలను సందర్శించి సమస్యల పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, ఎన్ఎస్‌యుఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి మోహన్, బత్తుల రమేష్ తదితరులుపాల్గొన్నారు.

## వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసు అనుమతి తీసుకోవాలి

*తిరుమలాయపాలెం ఆగస్టు 27 ప్రభాతవార్త*

వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్.ఐ. వరాల శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 31న జరిగే వినాయక చవితి ఉత్స వాలకు మండల పరిధిలోని గ్రామాల్లో గణేష్ మండపాల ఏర్పాట్లు చేస్తున్న కమిటీ సభ్యులు, స్థానిక పోలీస్ స్టేషన్లో కమిటీ వారి పేర్లు, మండపాలు ఎక్కడ ఏర్పాటు చేస్తున్నది, స్థల వివరాలతో పాటు మైక్ పర్మిషన్‌ను, నిమజ్జనం చేసే తేదీని, సమయాన్ని ముందుగానే పోలీస్ స్టేషన్లో నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. మైక్ పర్మిషన్ కోసం ఖమ్మ ంరూరల్ ఏసీపి కార్యాలయం నందు అనుమతి తీసుకోవాలని, కమిటీ సభ్యులు ప్రతి కమిటీ నుండి ఫోన్ నెంబర్లు సేకరించి పోలీస్ స్టేషన్లలో నమోదు చేయాలని ఎస్.ఐ. తెలిపారు. కమిటీ నిర్వాహకులు ఉత్స వాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, నిమజ్జనం సమయంలో చిన్నపిల్లను చెరువుల వద్దకు తీసుకెళ్లవద్దని ఆయన సూచించారు. ఎలాంటి ఘర్షణకు పాల్పడ్డా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రభుత్వ భూమి దర్జాగా కబ్జా

*ముదిగొండ,ఆగస్టు 27, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని పమ్మి గ్రామంలో దర్జాగా ప్రభుత్వ భూమిని కబ్జా చేశారంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమిలో పట్టా భూమి ఉందని నకిలీ డాక్యుమెంటేషన్ సృష్టించి రూ. లక్షల విలువ చేసే ప్రభుత్వ భూమిని అక్రమారునకలు కాజేసే యత్నం జరుగుతుందని దీని గురించి గతంలో కూడా ప్రభుత్వం భూమి ఆక్రమాలకు గురౌతుందని మండల రెవిన్యూ అధికారికి చెప్పగా నిర్లక్ష్యం వహించారని గ్రామస్తులు వాపోతున్నారు. రూ. లక్షలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కాజేయాలని అక్రమార్కులు చూస్తుంటే రెవిన్యూ అధికారులు అలువైపు కన్నెత్తైనా చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ప్రభుత్వ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరలేసిన అక్రమార్కులు ప్రభుత్వ భూమిని తూకం వేసి అమ్మకానికి పెడుతున్నారని, అదే గ్రామానికిచెందిన కొంత మంది రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ప్రభుత్వ స్దలంలో వరిగడ్డి వాములు వేయగా అట్టి వాములను ఆ రైతులకు ఎటువంటిసమాచారం ఇవ్వకుండా దౌర్జన్యంగా ట్రాక్టర్లతో బయటకు వేశారని, తమకు జరిగినఅన్యాయంగురించి రైతులు అధికారులకు సమాచారం ఇచ్చిన స్పందిచంకపోవడంతో ఈ సమస్య మరీంత ఊపిరి పోసుకుంటుందని వారు తెలిపారు. ఇప్పటికైనారెవిన్యూ అధికారులు స్పందించి గ్రామస్తులు ఆరోపిస్తున్నట్లు ఆ భూమి ప్రభుత్వ భూమా...? లేక పట్టాదారులదా...?అనే విషయంపై సమగ్ర విచారణ జరిపించాల్సినఅవసరం ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

# కరీంనగర్ ప్లీనరీకి తరలిరండి



**ఖమ్మం, ప్రభాతవార్త :** కరీంనగర్‌లో సెప్టెంబర్ 4న జరిగే మున్నూరుకాపుసంఘం అనుబంధ జర్నలిస్టుల ఫోరం ప్రథమ ప్లీనరీ సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి అధిక సంఖ్యలో మున్నూరుకాపుసంఘం జర్నలిస్టులు తరలిరావాల్సిందిగా శనివారం ఇక్కడ జరిగిన సంఘం సమావేశం పిలుపునిచ్చింది. మున్నూరుకాపుసంఘం రాష్ట్ర నాయకులు ఆకుల గాంధీ, జర్నలిస్టు సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారు ఆకుతోట ఆదినారాయణ, సంఘం జిల్లా కో కన్వీనర్ కురాకుల గోపి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ సంఘంలోని ప్రతి సభ్యుడు కరీంనగర్ ప్లీనర్‌కి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. 4వ తేదీ ఉదయం ఆరుగంటలకు ఖమ్మం నుంచి బయలుదేరాల్సి ఉంటుందని, ఆ మేరకు సిద్ధంగా ఉండాలన్నారు, ఇందుకు సంబంధించి సోమవారం సమావేశం నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ సమావేశంలో సంఘం సీనియర్ నాయకులు ఆవుల శ్రీనివాసరావు, విజేత, గడల నరసింహారావు, పిన్ని సత్యనారాయణ, రజనీకాంత్, నర్సింగ్ రంగారావు, కమతల శ్రీనివాస్, మల్లికార్జున్‌రావు. పడాల శ్రీనివాసరావు, గోగుల నారాయణరావు తదతరులు పాల్గొన్నారు.

## పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకే

# బస్తీ దవాఖానాలు

**- ఎమ్మెల్యే వనమా, కలెక్టర్ అనుదీప్**



బస్తీ దవాఖానాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వనమా, కలెక్టర్ అనుదీప్‌లు

**కొత్తగూడెం, ఆగస్టు 27 - ప్రభాతవార్త :** పేదలకు నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించడంలో బస్తీ దవాఖానాలు ఎంతగానో దోహదపడతాయని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులోని ఏ పవర్‌బస్తీలో రూ.13 లక్షలతో నిర్మించిన బస్తీదవాఖానాను ప్రారంభించారు. వైద్య సేవల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బస్తీ దవాఖానా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆరోగ్య సమస్యల గురించి పేద ప్రజలు ఇబ్బందులు పడకుండా, వారికి ఆర్థికంగా భారం కాకుండా ఉండాలనే ధ్యేయంతోనే ప్రభుత్వం బస్తీలకు చేరువలో బస్తీ దవాఖానాలను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ప్రతీ సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, డీఎంహెచ్‌వో డాక్టర్ దయానందస్వామి, మున్సిపల్ కమిషనర్ నవీన్‌కుమార్, తహసీల్దార్ రామకృష్ణ, డాక్టర్ చేతన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆసరా అర్హులైన అందరికి అందాలి : భట్టి



**మధిర, ఆగస్టు 27, ప్రభాతవార్త :**

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అన్ని వర్గాల అర్హులైన పేదలకు అందాలని మధిర ఎమ్మెల్యే సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం పట్టణంలోని మార్కెట్ యార్డు రైతు వేదికలో నిర్వహించిన ఆసరా లబ్దిదారులకు పెన్షన్ల పంపిణీలో ఆయనతో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావులు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... ఆసరా పెన్షన్లు అందించడం ప్రభుత్వాల సామాజిక బాధ్యత అని అన్నారు. మండలానికి 1547 ఆసరా ఫించన్లు మంజూర య్యాయని, ఎవరైనా అర్హులైన లబ్దిదారులు ఉంటే దరఖాస్తు చేసుకుంటే వారికి అందించే ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్క అధికారు లను ఆదేశించారు. రాష్ట్రంలో, దేశంలో మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల్లో భయాందోళనకు శాంతి భద్రతల విఘ్నాతానికి భారతీయ జనతా పార్టీ పాల్పడుతుందని తీవ్ర విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉన్నదని భట్టి విక్రమార్క అన్నారు. ప్రభుత్వాలు పంపిణీచేసే ప్రతి సంక్షేమ పథకం ప్రజల సొమ్ము నుండి చెల్లిస్తున్నదని అర్హులైన అందరికీ అందేలాచూడాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులుగా తమతో పాటు అధికారులపై ఉన్నదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 57సంవత్సరాల వయస్సు కలిగిన వారికి కూడా

**ఇచ్చిన హామీ నెరవేర్చి పేదల కుటుంబాల్లో కేసీఆర్ వెలుగులు : లింగాల**

**లబ్దిదారుల ఆనందాల నడుమ ఆసరా పించన్ల పంపిణీ**

పెన్షన్ సౌకర్యం కల్పించడంతో వారి జీవితాల్లో వెలుగులు నిండాయని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. వజ్రోత్సవాల సందర్భంలో ఆగస్టు 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 10లక్షల నూతన పించన్లను మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. ఇంకా అర్హత ఉండి పెన్షన్ రాని వారు కూడా ధరఖాసునత చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర విత్తనాబి .వృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం సంక్షత్రు రంగంలో పరుగులు పెడుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం రంగాలు బలోపేతం చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ లలిత,మున్సిపల్ చైర్ పర్సన్ మొండి తోక లత,కమిషనర్

# గణేష్ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**రాత పరీక్షకు పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు...**

**వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్**

గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో ప్రజలంతా జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ సూచించారు. శనివారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 31 నుండి గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టిందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ముందుకు వెళ్లాలని పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. గణేష్ నిమజ్జనాలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా సరిపరా క్రేన్‌లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే లైట్లు, అగ్నిప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలని, అదేవిధంగా నిమజ్జనం చేసే సమయం, నిమజ్జనం మార్గాలపై పూర్తి సమాచారంపై స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఒ.లకు అవగాహన ఉండాలని సూచించారు. గణేష్ విగ్రహాల వద్ద స్టాటిక్ బందోబస్తు ఏర్పాటు చేయటంతో పాటు సున్నితమైన ప్రదేశాలలో పికెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మొబైల్ పార్టీలు, స్రైకింగ్ ఫోర్సెస్ విధిగా పెట్రోలింగ్ చేస్తారని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ముఖ్యమైన కార్యక్రమాలు, ప్రత్యేక పూజల సమయంలో అదనపు పోలీస్ బందోబస్తు ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. మండపాలకు వచ్చే జనాలను వాహనాలను కూడా క్రమపద్ధతిలో ఉండేలా సిబ్బంది నియంత్రించాలని, అనుమానిత ట్రబుల్‌మోంగర్స్, ఈవ్‌టీజర్‌లపై కూడా నిఘా పెట్టాలని సూచించారు. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటరీ ఉండేవిధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.

**...రాత పరీక్షకు పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు...**

టి.ఎస్.ఎల్.పి.ఆర్.బి. జేఎన్‌టియుహెచ్ ఆధ్వర్యంలో నేడు ఆదివారం జరగనున్న కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రాథమిక రాత పరీక్షకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా పార్కింగ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల బయట, పరిసరాలలో మాత్రమే బందోబస్తు నిర్వహించాలని సూచించారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాలలోని 500 మీటర్ల పరిధిలో ఎలాంటి ర్యాలీలు, సభలు నిర్వహించరాదని సూచించారు.

**క్రైమ్ ఎగెనెస్ట్ ఉమెన్, పోక్సో కేసులపై ప్రత్యేక చొరవ చూపాలి....**



సేఫ్టీ అండ్ సెక్యూరిటీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్, పోక్సో, ఎస్సీ, ఎస్టీ చైల్డ్ కేసులపై పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఆయా కేసుల్లో పెండింగ్ లేకుండా మరింత పురోగతి సాధించాలని అన్నారు. ప్రధానంగా కేసుల దర్యాప్తుల్లో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించటం వల్ల నేరస్థులకు సకాలంలో శిక్షపడి నేరాలు అదుపులో ఉంటాయని అన్నారు. నేర నిరూపణలో సాంకేతికతను సమర్థవంతంగా వాడుకుంటూ నేర నిరూపణకు అవసరమైన భౌతిక సాక్ష్యాలను, ఆధారాలను సేకరించటం, కోర్టు మానిటరింగ్ సిస్టమ్ ద్వారా పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సమన్వయం చేసుకుంటూ సాక్ష్యాలను సకాలంలో న్యాయస్థానంలో ప్రవేశపెట్టి నిందితులకు శిక్షపడేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

## - ఏఎస్పీ రోహిత్‌రాజ్

ఇట్టి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కొత్తగూడెం రీజియన్ నందు ఏర్పాటు చేసే 39 పరీక్ష కేంద్రాలకు మైనింగ్ కళాశాల ప్రిన్సిపల్ పున్నంచందర్, భద్రాచలం నందు ఏర్పాటు చేసిన 10 పరీక్ష కేంద్రాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భద్రయ్య రీజినల్ కో.ఆర్డినేటర్ వ్యవహరించనున్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న 49 కేంద్రాలకు 49 మంది ఛీఫ్ సూపరింటెండెంట్‌లు అబ్జర్వర్‌లుగా వ్యవహరించనున్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు నేడు ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు పరీక్ష నిర్వహించబడునని, పరీక్షకు ఒక్కనిమిషం ఆలస్యం అయినా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడదని ఏఎస్పీ తెలియజేశారు. అదేవిధంగా అభ్యర్థులు హాల్‌టిక్కెట్‌తో పాటు ఒక పెన్నుమాత్రమే తెచ్చుకోవాలని, ఎటువంటి ఎలక్ట్రికల్‌కు సంబంధించిన వస్తువులను అనుమతించబడదని, అభ్యర్థులకు బయోమెట్రిక్ విధానం ద్వారా అనుమతించబడుతుందని, ఎటువంటి పచ్చబొట్లు లేకుండా చూసుకోవాలని, పరీక్ష సమయం పూర్తి అయ్యేంతవరకు బయటకు అనుమతించబడదని తెలియజేశారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల్లో అవసరమైన మంచినీటి వసతి, పార్కింగ్ వసతి, తాత్కాలిక చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలియజేశారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా కోవిడ్ నిబంధనలు పాటించాలని తెలియజేశారు.

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన పీఈటీ

**కొత్తగూడెం స్పోర్ట్స్, ఆగస్టు 27 - ప్రభాతవార్త :**

హైదరాబాద్ జింఖానా గ్రౌండ్‌లో జరుగుతున్న ఆలిండియా సివిల్ సర్వీస్ టోర్నమెంట్‌లో జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి ఉన్నత పాఠశాల పీఈటీ కే.నాగలక్ష్మి ప్రతిభ కనపర్చి మొదటి స్థానంలో నిలిచారు.

షాట్‌పుట్ విభాగంలో ప్రతిభ కనపర్చడంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా డీఈవో సోమశేఖరశర్మ, డీవైఎస్‌వో, హెచ్‌ఎంలు, పాఠశాల యాజమాన్యం, సహోపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



పీఈటీ కే.నాగలక్ష్మి